# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 55, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం -13 - మే - 2025


## చత్తీస్‌గఢ్ లో ఘోర రోడ్డు ప్రమాదం ..

# 13 మంది దుర్మరణం

●ప్రయాణికులతో వెళుతున్న వాహనాన్ని ఢీకొన్న ట్రక్కు




- ●తొమ్మిది మంది మహిళలు, నలుగురు చిన్నారులు మృతి
- ●మరో 30 మందికి గాయాలు
- ●రాయ్‌పుర్ – బలోద బజార్ మార్గంలో దుర్ఘటన

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ



హైదరాబాద్: రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. భారత్-పాక్ ఉద్రిక్తతలు, దేశంలో జరిగిన పరిణామాల దృష్ట్యా సమావేశ మయ్యారు. రాష్ట్రంలోని పరిస్థితులను గవర్న ర్‌కు ముఖ్యమంత్రి వివరించారు. కార్యక్ర మంలో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

## యుద్ధమంటే బాలీవుడ్ సినిమా అనుకుంటున్నారా?.. అసలు యుద్ధం అంటే ఏం తెలుసా?... యుద్ధం అంత రొమాంటిక్‌గా ఉండదు.





యుద్ధానికి వెళ్లడానికి నేను సిద్ధమే అయినా దౌత్యాన్ని తొలి అవకాశంగా చూస్తాను

యుద్ధం అనేది మనం ఎంచుకునే చివరి అవకాశంగా ఉండాలి

రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై పెదవి విరుస్తున్న వారికి నరవణే కౌంటర్



# మీ సేవలు అసామాన్యం



- ●డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ●అంతర్జాతీయ నర్సుల దినోత్సవం
- ●పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ స్టాఫ్ నర్సులతో పవన్ భేటీ
- ●విశిష్ట సేవలు అందించిన 8 మంది నర్సులకు సత్కారం
- ●వైద్యరంగంలో నర్సుల సేవలు వెలకట్టలేనివన్న డిప్యూటీ సీఎం

## అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా వారిని కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది

అమరావతి: అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ స్టాఫ్ నర్సులతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. విశిష్ట సేవలు అందించిన 8 మంది నర్సులను ఉపముఖ్యమంత్రి సత్కరించారు. అనంతరం పవన్ మాట్లాడుతూ... వైద్య రంగంలో

వివరాలు 2లో..



## అమెరికా-చైనా మధ్య చర్చలు

చైనాతో చర్చల్లో గణనీయమైన పురోగతి కన్పించింది

- ● వాణిజ్య యుద్ధంలో నష్టాన్ని తగ్గించే దిశగా ట్రేడ్ డీల్ కు ఇరుదేశాలు సుముఖత
- ●అమెరికా-చైనా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్..!
- ●వాణిజ్య యుద్ధ ఆందోళనల వేళ ఇరుదేశాల మధ్య స్విట్జర్లాండ్ వేదికగా రెండు రోజుల పాటు చర్చలు

2లో




## మా పోరాటం ఉగ్రవాదులపైనే..

## పాక్ నష్టానికి బాధ్యత వారిదే

పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయి

ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాం

పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం

ఢిల్లీ: 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా మే 7న జరిపిన దాడుల్లో ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు రక్షణశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఉగ్రవాదం, ఉగ్రవాదులపైనే తమ పోరు అని 'ఆపరేషన్ సిందూర్'పై నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై దాడుల వీడియోలను అధికారులు ప్రదర్శించారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- ●తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు
- ●టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారు
- ●టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారు
- ●కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు

## పహల్గామ్ దాడి సాకుతోనే

## భారత్ మాపై దాడికి దిగింది

.. పాక్ ప్రధాని సంచలన ఆరోపణ

కాల్పుల విరమణ మా చారిత్రక విజయమన్న షెహబాజ్ షరీఫ్

తమ సైనిక ప్రతిస్పందన వల్లే కాల్పుల విరమణ అన్న పాక్ ప్రధాని

భారత సైనిక స్థావరాలను ధ్వంసం చేశామన్న షరీఫ్

పహల్గామ్ దాడిని భారత్ సాకుగా తీసుకుందని ఆరోపణ




ఢిల్లీ: ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ దాడిని ఒక సాకుగా చూపి భారత్ తమ దేశంపై దాడికి పాల్పడిందని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ తీవ్ర ఆరోపణలు చేశారు. జాతినుద్దేశించి ప్రసంగించిన ఆయన ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని తమ దేశ 'చారిత్రక విజయం'గా అభివర్ణించారు. భారత దురాక్రమణకు తమ సైన్యం సమర్థవంతంగా బదులిచ్చిందని ప్రశంసించారు. కొన్ని రోజుల పాటు కొనసాగిన తీవ్ర

# సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో

# జీసీసీ హబ్‌గా హైదరాబాద్


### హైదరాబాద్‌లో సొనాటా సాఫ్ట్‌వేర్ కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

- ●నగరం సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా రూపుదిద్దుకుంటోందన్న సీఎం
- ●ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- ●తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, హైదరాబాద్‌ను ప్రపంచంలోని అద్భుత నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ప్రణాళిక

వివరాలు 2లో..




హైదరాబాద్: ఆర్థిక వృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగ కల్పన, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనతో పాటే సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని సమతుల్యం చేసుకుంటూ సమగ్రమైన సమ్మిళితమైన అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. "తెలంగాణ రైజింగ్" అనే ఆలోచనలో ఈ దార్శనికత ఇమిడి ఉందని అన్నారు. నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ నూతన ఫెసిలిటీ సెంటర్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, హైదరాబాద్‌ను ప్రపంచంలోని అద్భుత నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ప్రణాళికలను ఈ వేదికగా వివరించారు. అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దడంలో, తెలంగాణ అభివృద్ధిని ప్రపంచం ముందు చాటడానికి ప్రతి ఒక్కరి సహకారం కావాలని, హైదరాబాద్ బ్రాండ్ అంబాసిడర్లుగా పనిచేయాలని కోరారు. "హైదరాబాద్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల హబ్ గా మారింది. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్, ఏఐ -రెడీ డేటా సెంటర్లలో ప్రముఖంగా నిలుస్తోంది. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి గ్లోబల్ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో కార్యకలాపాలను విస్తరించాయి.




## బంగ్లాదేశ్ హసీనా బిగ్ షాక్

షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీని నిషేదం

ఉగ్రవ్యతిరేక చట్టం నిబంధనల ప్రకారం అవామీ లీగ్‌ను నిషేధించినట్లు అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రకటన

సలహాదారుల మండలి(కేబినెట్) నిర్ణయం మేరకే నిషేధం విధించామని, నిషేధానికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను త్వరలోనే ఇస్తాం

## ఓ వైపు భానుడి భగభగలు..

# మరో వైపు వరుణుడి ప్రతాపం..!

దేశవ్యాప్తంగా వింత వాతావరణం ఏర్పడుతున్నది

పలు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి

ఉత్తర, మధ్య, పశ్చిమ భారతంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదు



ఢిల్లీ: దేశవ్యాప్తంగా వింత వాతావరణం ఏర్పడుతున్నది. పలు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర, మధ్య, పశ్చిమ భారతంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. అదే సమయంలో ఈశాన్య, దక్షిణాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో వాయువ్య భారతంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రాబోయే మూడు నుంచి ఐదురోజులు 4 నుంచి 6 డిగ్రీల వరకు పెరగవచ్చని పేర్కొంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, ఒడిశా మరియు జార?ండ్‌లలో ఉష్ణోగ్రతలు 2 నుండి 4 డిగ్రీల వరకు పెరుగుతాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆయా ప్రాంతాల్లో

మిగతా.. 2లో

## పాక్ తో చర్చల్లో బిగ్ ట్విస్ట్, ప్రధాని పట్టు



లక్ష్యంతోనే చర్చలు వాయిదా

రెండు దేశాల మిలిటరీ ఆపరేషన్స్ డీజీ ల మధ్య హాట్ లైన్ లో చర్చలు

- అనూహ్య పరిణామాలు..!!

భారత్ డిమాండ్ల పైన పాక్ స్పందనకు అనుగుణంగానే నడుచుకోవాలని త్రివిధ దళాలకు ప్రధాని స్పష్టం

పాక్ ను పూర్తిగా ఫిక్స్ చేసే

ఢిల్లీ: భారత్ – పాక్ చర్చల వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.రెండు దేశాల మిలిటరీ ఆపరేషన్స్ డీజీ ల మధ్య హాట్ లైన్ లో చర్చలు జరగాల్సి ఉంది. ప్రధాన మోదీ ఉన్నత స్థాయి సమీక్ష ఏర్పాటు చేసారు. చర్చల వేళ తన వైఖరిని తేల్చి చెప్పారు. భారత్ డిమాండ్ల పైన పాక్ స్పందనకు అనుగుణంగానే నడుచుకోవాలని త్రివిధ దళాలకు ప్రధాని స్పష్టం చేసారు. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని క్లారిటీ ఇచ్చారు. దీంతో,

మిగతా.. 2లో

### పహల్గామ్ దాడి సాకుతోనే

# భారత్ మాపై దాడికి దిగింది

మొదటి పేజీ తరువాయి




కొన్ని రోజుల పాటు కొనసాగిన తీవ్ర సరిహద్దు ఉద్రిక్తతల అనంతరం భూమి, గాలి, సముద్ర మార్గాల ద్వారా అన్ని రకాల సైనిక చర్యలను నిలిపివేయడానికి భారత్, పాకిస్థాన్ అంగీకరించిన కొన్ని గంటలకే షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తన ప్రసంగంలో జాతీయవాద అంశాలను ప్రముఖంగా ప్రస్తావించిన ఆయన "మా చర్య విద్వేషం, దురాక్రమణ, మత మూర?త్వంపై జరిగింది. ఇది మా సూత్రాలకు, గౌరవానికి దక్కిన విజయం. ఒక గౌరవప్రదమైన దేశానికి తగిన శత్రువుతో మేం దీన్ని చేశాం. ఇది కేవలం సాయుధ బలగాల విజయం మాత్రమే కాదు, మొత్తం జాతి విజయం" అని అన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం ఇస్లామాబాద్ చొరవతో జరిగిన దౌత్యపరమైన అవగాహన కాదని, పాకిస్థాన్ సైనిక పరాక్రమం వల్లే సాధ్యమైందని షరీఫ్ తన టెలివిజన్ ప్రసంగంలో చిత్రీకరించే ప్రయత్నం చేశారు. "శత్రువుకు బాగా అర్థమయ్యే భాషలోనే సమాధానం చెప్పాలని మేం నిర్ణయించుకున్నాం" అని ఆయన ప్రకటించారు. పాకిస్థాన్ "ఆత్మగౌరవం, నిజాయితీ కలిగిన దేశం" అనడానికి ఈ ఒప్పందమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. తమ సాయుధ బలగాలు భారత్ వైమానిక స్థావరాలు, ఆయుధాగారాలను ధ్వంసం చేశాయని షరీఫ్ ఘనంగా ప్రకటించారు. అయితే, ఈ ఆరోపణలను భారత అధికారులు కల్పితాలుగా కొట్టిపారేశారు. దాదాపు 20 నిమిషాల తన ప్రసంగంలో షరీఫ్ మొత్తం విషయాన్ని మార్చివేసేందుకు ప్రయత్నించినట్లు కనిపించింది. పహల్గామ్ ఘటనను సాకుగా చూపి భారత్ తమపై 'అన్యాయమైన యుద్ధం' ప్రకటించిందని, పాకిస్థాన్‌ను బాధితురాలిగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. భారత బలగాలు పౌరులు, మసీదులు, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలను భారత్ తప్పుడు ప్రచారంగా ఖండించింది. వాస్తవానికి, క్షేత్రస్థాయి దృశ్యాలు భారత వైమానిక స్థావరాలు సురక్షితంగా ఉన్నాయని, మౌలిక సదుపాయాలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని చూపించాయి. ఇది షరీఫ్ వాదనలకు విరుద్ధంగా ఉంది. అంతేకాకుండా కాల్పుల్లో పాకిస్థాన్ పౌరులకు ఎలాంటి హాని కలగకుండా ఉండేలా ప్రతీకార చర్యలు పద్ధతి ప్రకారం చేపట్టామని భారత ప్రభుత్వం తెలిపింది.

# నర్సుల సేవలు అనన్య సామాన్యం

మొదటి పేజీ తరువాయి



వైద్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని, ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని కొనియాడారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివని అన్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని తెలిపారు. మహమ్మారి కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా నర్సులు చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇక, ఇటీవల సింగపూర్‌లో తన కుమారుడు మార్క్ శంకర్ పాఠశాలలో సంభవించిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డ తర్వాత ఆసుపత్రిలో చేరాడని, అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి వారి కష్టం గుర్తుకొచ్చిందని చెప్పారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా వారిని కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని జనసేనాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని, వాటిని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# ఓ వైపు భానుడి భగభగలు.. మరో వైపు వరుణుడి ప్రతాపం..!

మొదటి పేజీ తరువాయి

ఆయా ప్రాంతాల్లో పలుచోట్ల వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఆదివారం నుంచి గురువారం వరకు పశ్చిమ బెంగాల్, బిహార్, జార?ండ్, తూర్పు ఉత్తరప్రదేశ్‌లో వేడిగాలులుంటాయని పేర్కొంది. వెస్టర్న్ డిస్ట్రబెన్స్ కారణంగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకునే అవకాశాలున్నాయని తెలిపింది. ఉత్తర పాకిస్తాన్ సమీపంలో తుఫాను చురుగ్గా ఉందని.. దాంతో పాటు ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది. దాంతో ఆది, సోమవారాల్లో జమ్మూ కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లోనూ పలుచోట్ల వానలు కురుస్తాయని అంచనా వేసింది. రాబోయే ఐదు రోజుల్లో ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం, మణిపూర్, త్రిపురలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు పడుతాయని తెలిపింది. దాంతో వరదలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. అదే సమయంలో దక్షిణ భారతంలోనూ రాబోయే రెండురోజులు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఏపీ, తెలంగాణ, కర్నాటక, తమిళనాడులోని తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడేందుకు అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు, బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. హిమాచల్‌లో వర్షం, హిమపాతం కారణంగా చలి పెరిగింది. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే కేరళను తాకుతాయని భారత వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

### సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో

# జీసీసీ హబ్‌గా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్‌లో కార్యకలాపాలను విస్తరించాయి. హైదరాబాద్ అంతర్జాతీయ ప్రాముఖ్యత పెరిగింది. ప్రస్తుతం మిస్ వరల్డ్ పోటీలకు ఈ నగరం ఆతిథ్యమిస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ ఈవెంట్లు హైదరాబాద్‌లో నిర్వహిస్తాం. తెలంగాణ అనేక కీలక రంగాల్లో దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. కేంద్ర ప్రభుత్వ నివేదికల ప్రకారం పోలీసింగ్ లో గానీ, చట్టాలను సరిగా అమలు చేయడంలోగానీ, ద్రవ్యోల్బణ నియంత్రణ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగ కల్పన, పన్నుల వసూళ్లలో తెలంగాణ అగ్రగామిగా ఉంది. స్వయం సహాయ సంఘాల ద్వారా 66 లక్షల మందికి పైగా మహిళలకు సాధికారత కల్పిస్తూ, దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఫండింగ్ మరియు మెంటరింగ్ కార్యక్రమాన్ని తెలంగాణ అమలు చేస్తోంది. రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ద్వారా వేలాది యువతకు వ్యాపార, స్వయం ఉపాధి రంగాల్లో మద్దతు అందిస్తున్నాం. అలాగే, సమానత్వం దిశగా కీలక అడుగు వేసిన తెలంగాణ, ట్రాన్స్‌జెండర్ వాలంటీర్లను హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ బృందంలో చేర్చిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. తెలంగాణలో మౌలిక సదుపాయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం డ్రైపోర్టును ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్‌లోని సముద్రతీర పోర్టుకు అనుసంధానం చేయనున్నాం. భారతదేశంలోనే అత్యంత శాస్త్రీయంగా ప్రణాళికాబద్ధంగా హైదరాబాద్ సమీపంలో 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణాన్ని చేపట్టాం. ఇందులో ప్రత్యేకంగా 'ఏఐ సిటీ' కూడా ఏర్పాటు చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపించడం వంటి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నాం. 2023 డిసెంబర్ నుండి ఇప్పటివరకు తెలంగాణ ? 3 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, దాదాపు 1 లక్షకు పైగా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించాం. దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమావేశం, అమెరికా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్ వంటి దేశాల్లో పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశాల ద్వారా పెట్టుబడుల ఆకర్షణలో భారతదేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ నిలిచింది. దావోస్ సమావేశంలోనే ?1.78 లక్షల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు లభించాయి." అని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఐటీ మరియు పరిశ్రమల మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, సోనాటా సాఫ్ట్‌వేర్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శ్రీ సమీర్ ధీర్ గారితో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.




### రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, వ్యయంపై

# శ్వేతపత్రం విడుదల చేయాలి

హైదరాబాద్: తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. టీజీఐఐసీలో 1.75 లక్షల ఎకరాలను కేసీఆర్ అందుబాటులో ఉంచారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ భూమిని కుదువపెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ రహస్య జీవో ఇచ్చారని ఆరోపించారు. అన్ని భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కుదువపెట్టేలా జీవో తీసుకొచ్చారన్నారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను కుదువ పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. "టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారిస్తే ఎందుకు దాచారో సీఎం జవాబివ్వాలి. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో పెట్టాక 1.75 లక్షల ఎకరాలకు ఎవరిది బాధ్యత? నిపుణుల సిఫార్సు లేకుండా చేస్తే జీవోను ఉపసంహరించుకోవాలి. భూములు కుదువ పెట్టి.. వచ్చిన డబ్బు పక్కదారి పట్టించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్ల అప్పులు చేసింది. రూ.80 వేల కోట్లు మాత్రమే అప్పులు, వడ్డీల కోసం చెల్లించారు. మిగిలిన రూ.లక్ష కోట్లు ఎక్కడికి పోయాయి? ప్రభుత్వ అప్పులు, వ్యయంపై శ్వేతపత్రం విడుదల చేయాలి.

**పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం..**

నేను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నా. 47 నియోజకవర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలే చెబుతున్నా. పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. పార్టీలో నాపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు.. అది సరికాదు. సమయం వస్తే అన్నీ బయటకు వస్తాయి. నన్ను రెచ్చగొడితే ఇంకా గట్టిగా స్పందిస్తాను. నాపై దుష్ప్రచారం విషయంలో పార్టీ స్పందిస్తుందని భావిస్తున్నా" అని కవిత తెలిపారు.

### చత్తీస్‌గఢ్ లో ఘోర రోడ్డు ప్రమాదం ..

# 13 మంది దుర్మరణం

:చత్తీస్‌గఢ్: చత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. రాయ్‌పూర్ - బలోద బజార్ మార్గంలో ఈ రోజు వేకువజామున జరిగిన ఈ దుర్ఘటనలో 13 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రయాణికులతో వెళుతున్న వాహనాన్ని అతివేగంగా వస్తున్న ట్రక్కు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో తొమ్మిది మంది మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. మరో 30 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించినట్లు రాయ్‌పూర్ ఎస్పీ లాల్ ఉమ్మెద్ సింగ్ తెలిపారు. బాధితులు ఓ వివాహ వేడుకకు హాజరై చౌతియా ఛత్తీ నుంచి రాయ్‌పూర్ వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

# బంగ్లాదేశ్ హసీనా బిగ్ షాక్

### షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీని నిషేదం

ఢాకా/న్యూఢిల్లీ: బంగ్లాదేశ్‌లో ముహమ్మద్ యూనుస్ సారథ్యంలోని తాత్కాలిక ప్రభుత్వం మాజీ మహిళా ప్రధానమంత్రి షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీని నిషేధించింది. ఉగ్రవ్యతిరేక చట్టం నిబంధనల ప్రకారం అవామీ లీగ్‌ను నిషేధించినట్లు అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. సలహాదారుల మండలి(కేబినెట్) నిర్ణయం మేరకే నిషేధం విధించామని, నిషేధానికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను త్వరలోనే ఇస్తామని ప్రభుత్వం పేర్కొంది. అవామీ లీగ్, ఆ పార్టీ అగ్ర నేతలపై అంతర్జాతీయ నేరాల ట్రిబ్యూనల్‌లో కొనసాగుతున్న కేసుల విచారణ ముగిసేదాకా ఈ రాజకీయ పార్టీపై నిషేధం అమల్లో ఉంటుందని ప్రభుత్వం స్పష్టంచేసింది. షేక్‌హసీనా సారథ్యంలోని ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు 2024 జూలైలో ఉద్యమించిన విద్యార్థి సంఘాలు, నేతలు, సాక్షుల భద్రత, పరిరక్షణ కోసం అవామీ పార్టీపై నిషేధాజ్ఞలు అమలుచేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. 1949లో అవామీ లీగ్ పార్టీ ఏర్పడింది. తూర్పు పాకిస్తాన్‌లోని బెంగాలీలకు స్వయంప్రతిపత్తి హక్కులు దఖలుపడాలన్న లక్ష్యంతో అప్పట్లో అవామీ లీగ్ ఉద్యమం చేసింది. చివరకు స్వతంత్ర బంగ్లాదేశ్ ఆవిర్భావానికి కారణమైంది.

# వాణిజ్య యుద్ధానికి తెర పడేనా?

### అమెరికా- చైనా అధికారుల టారిఫ్ చర్చలు మొదలు

జెనీవా: ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య వివాదాన్ని తగ్గించే లక్ష్యంతో అమెరికా ట్రెజరీ కార్యదర్శి, అత్యున్నత వాణిజ్య ప్రతినిధి ఉన్నతస్థాయి చైనా అధికారులతో చర్చలు ప్రారంభించారు. ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్, అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్‌లు ప్రీమియర్ హీ లిఫెంగ్ నేతృత్వంలోని చైనా ప్రతినిధి బృందంతో సమావేశాలు ప్రారంభించారని చైనాకు చెందిన షిన్హువా న్యూస్ ఏజెన్సీ తెలిపింది. రెండు వైపుల దౌత్యవేత్తలు కూడా చర్చలు ప్రారంభమయ్యాయని ధ్రువీకరించారు. చర్చలు ఎక్కడ జరుగుతున్నాయనే కచ్చితమైన ప్రదేశాన్ని మాత్రం వారు బహిర్గతం చేయలేదు. ఈ టారిఫ్ చర్చలు పురోగతి సాధించే అవకాశం కనిపిస్తోందని సమాచారం. రెండు దేశాలు ఒకదానికొకటి విధించుకున్న భారీ టారిఫ్‌లు తగ్గించుకుంటాయనే ఆశలు చిగురిస్తున్నాయి. ఇది ప్రపంచ మార్కెట్లు, పసిఫిక్ మహాసముద్రం రెండు వైపులా అమెరికా-చైనా వాణిజ్యంపై ఆధారపడిన కంపెనీలకు ఉపశమనం కలిగించే చర్యగా భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో చైనాపై సుంకాలను 145 శాతానికి పెంచిన సంగతి విదితమే. దీనికి ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. ఇలా అధిక టారిఫ్‌లు విధించుకోవడం అంటే ఈ దేశాలు ఒకదానికొకటి ఉత్పత్తులను బహిష్కరించుకోవడం కిందే లెక్క. గత ఏడాది ఈ రెండు దేశాల మధ్య వాణిజ్యం 660 బిలియన్ డాలర్లకు చేరుకుంది. తాజా చర్చల ప్రారంభానికి ముందే, చైనాపై అమెరికా సుంకాలు తగ్గించవచ్చని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో పేర్కొన్నారు. 80 శాతం సుంకాల విధింపు సరైనదిగా భావిస్తున్నామని తెలిపారు.

# అమెరికా-చైనా మధ్య చర్చలు

### చైనాతో చర్చల్లో గణనీయమైన పురోగతి కన్పించింది

ఢిల్లీ: ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య వివాదాన్ని తగ్గించే లక్ష్యంతో అమెరికా-చైనా మధ్య జరిగిన చర్చలు సానుకూలంగా ముగిసినట్లు తెలుస్తోంది. వాణిజ్య యుద్ధంలో నష్టాన్ని తగ్గించే దిశగా ట్రేడ్ డీల్ కు ఇరుదేశాలు సుముఖత చూపించినట్లు సమాచారం. చైనాతో చర్చల్లో గణనీయమైన పురోగతి కన్పించిందని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తాజాగా ప్రకటించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను (అమెరికా కాలమానం ప్రకారం) మీడియాకు వెల్లడిస్తామని తెలిపారు. వాణిజ్య యుద్ధ ఆందోళనల వేళ ఇరుదేశాల మధ్య స్విట్జర్లాండ్ వేదికగా రెండు రోజుల పాటు చర్చలు జరిగాయి. స్కాట్ బెసెంట్, అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్.. చైనా ప్రతినిధులతో సమావేశమయ్యారు. దీనిపై బెసెంట్ మాట్లాడుతూ.. చర్చలు ఫలప్రదంగా జరిగాయని తెలిపారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు పూర్తి అవగాహన ఉందన్నారు. ఇరుదేశాలు పరస్పరం విధించుకున్న టారిఫ్‌లు భారీ స్థాయిలోనే ఉన్నాయని, వాటిని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయితే, సుంకాల తగ్గింపునకు అంగీకరించారా లేదా? అన్న వివరాలను ఆయన వెల్లడించలేదు. అనంతరం గ్రీర్ స్పందిస్తూ.. ఇరుదేశాల మధ్య 1.2 ట్రిలియన్ డాలర్ల వాణిజ్య లోటును తగ్గించుకునేందుకు ఇరువైపులా ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిపారు. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా దీనిపై ట్రూత్ వేదికగా పోస్ట్ చేశారు. "చైనాతో మంచి భేటీ జరిగింది. చాలా విషయాలు చర్చకు వచ్చాయి. కొన్నింటిపై ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరింది. రెండు దేశాలకు ప్రయోజనకర నిర్ణయాలు తీసుకోవాలనే మేం కోరుకుంటున్నాం. మంచి పురోగతి లభించింది" అని ఆయన రాసుకొచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో చైనాపై సుంకాలను 145 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. ఇలా అధిక టారిఫ్‌లు విధించుకోవడం అంటే ఈ దేశాలు ఒకదానికొకటి ఉత్పత్తులను బహిష్కరించుకోవడం కిందే లెక్క. గత ఏడాది ఈ రెండు దేశాల మధ్య వాణిజ్యం 660 బిలియన్ డాలర్లకు చేరుకుంది. తాజా చర్చల ప్రారంభానికి ముందే, చైనాపై అమెరికా సుంకాలు తగ్గించవచ్చని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో పేర్కొన్నారు. 80 శాతం సుంకాల విధింపు సరైనదిగా భావిస్తున్నామని తెలిపారు. ఇదిలాఉండగా.. భారత్ సహా ఇతర దేశాలతోనూ త్వరలో వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని శ్వేతసౌధం ఆర్థిక సలహాదారు కెవిన్ హాసెట్ వెల్లడించారు.

# యుద్ధమంటే బాలీవుడ్ సినిమా అనుకుంటున్నారా?..

:ఢిల్లీ: భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై పెదవి విరుస్తున్న వారికి నరవణే కౌంటర్ ఇచ్చారు. యుద్ధం అంటే బాలీవుడ్ సినిమా కాదు.. యుద్ధం వల్ల సరిహద్దు గ్రామాల ప్రజల పరిస్థితి ఏంటో ఎవరికైనా తెలుసా? అని ప్రశ్నించారు. ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే తాజాగా మాట్లాడుతూ.. 'భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై అందరూ మాట్లాడుతున్నారు. అసలు యుద్ధం అంటే ఏం తెలుసా?. యుద్ధమంటే బాలీవుడ్ సినిమా అనుకుంటున్నారా?. యుద్ధం అంత రొమాంటిక్‌గా ఉండదు. యుద్ధానికి వెళ్లడానికి నేను సిద్ధమే అయినా దౌత్యాన్ని తొలి అవకాశంగా చూస్తాను. యుద్ధం అనేది మనం ఎంచుకునే చివరి అవకాశంగా ఉండాలి. అందుకే ప్రధాని మోదీ ఇది యుద్ధాల శకం కాదని చెప్పారు. తెలివితక్కువ వాళ్ల వల్ల బలవంతంగా యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడినా.. దాన్ని నివారించేందుకే మనం మొగ్గు చూపాలి. ఇప్పుడు చాలామంది పూర్తిస్థాయి యుద్ధానికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్నారు. సైన్యంలో పనిచేసిన వ్యక్తిగా.. చర్చలతోనే సమస్య పరిష్కారం కావాలని కోరుకుంటాను. యుద్ధం వల్ల సరిహద్దు గ్రామాల ప్రజల పరిస్థితి ఘోరంగా ఉంటుంది. చిన్నపిల్లలు సైతం బిక్కుబిక్కుమంటూ రాత్రి పూట ఆశ్రయ కేంద్రాలకు పరిగెత్తాల్సి పరిస్థితులు ఉంటాయి. ఇవేవీ మిగతా వారికి తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు తమ తల్లిదండ్రులను కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కొన్నిసార్లు దాడుల కారణంగా పిల్లలు సైతం తీవ్రంగా గాయపడతారు. యుద్ధం ప్రభావం ఆర్థిక వ్యవస్థపై పడుతుంది. దీర్ఘకాలిక ఆర్థిక భారం మోయాల్సి వస్తుంది. యుద్ధమంటే ఖరీదైన వ్యాపారం' అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. అంతకుముందు ఆపరేషన్ సిందూర్‌పై మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ సినిమా అప్పుడే అయిపోలేదు.. ఇంకా ఉంది అంటూ ఆయన ట్వీట్ చేశారు. దీంతో, ఆయన కామెంట్స్‌పై తీవ్రమైన చర్చ జరిగింది. మరోవైపు.. భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరగడంతో భిన్న వ్యాఖ్యలు వినిపించాయి. ఈ ఒప్పందానికి భారత్ ఎందుకు ఒప్పుకుందని అటు ప్రతిపక్షాలు, సోషల్ మీడియాలో కొందరు ప్రశ్నించారు. ఇప్పటి వరకు రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధం కారణంగా భారత్‌కు జరిగిన లాభమేంటి? అని కామెంట్స్ చేశారు.

# పాక్ తో చర్చల్లో బిగ్ ట్విస్ట్, ప్రధాని పట్టు

మొదటి పేజీ తరువాయి



ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని క్లారిటీ ఇచ్చారు. దీంతో, చర్చల వేళ తదుపరి పరిణామాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

మోదీ కీలక సమీక్ష

ఇండో, పాక్ మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్స్ సమావేశం వాయిదా పడింది. ప్రధాని మోదీ కీలక సమావేశం ఏర్పాటు చేసారు. ఈ భేటీ అనంతరం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మోదీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భారత్, పాక్ చర్చల నేపథ్యంలో వివిధ అంశాల పై వీరు దృష్టిసారించినట్లు తెలుస్తోంది. రక్షణ ఉన్నతాధికారులతో ప్రధాని నిర్వహించిన రెండో కీలక భేటీ ఇది. ఇలా వరుస భేటీలతో పాక్ పైన ఒత్తిడి పెంచే వ్యూహాలకు మోదీ పదును పెడుతున్నారు. భారత్ డిమాండ్ల పైన పాక్ స్పందించాల్సిన అవసరం ఏర్పడింది. పాక్ ను పూర్తిగా ఫిక్స్ చేసే లక్ష్యంతోనే చర్చలు వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

భారత్ కీలక డిమాండ్లు

రెండు దేశాల మిలిటరీ ఆపరేషన్స్ డీజీ ల మధ్య హాట్ లైన్ లో చర్చలు జరుగుతున్నాయి. 48 గంటల పాటు కాల్పుల విరమణ, కొనసాగిం , ఉద్రిక్త వాతావరణం తగ్గించడం వంటి కీలక అంశాలపై ఇరు దేశాలు చర్చించనున్నాయి. కాగా, ఈ చర్చల సమయంలో భారత్ తమ డిమాండ్స్ ఏంటనేది తేల్చి చెప్పింది. కాల్పుల విరమణ కోసం భారత్ ప్రధానితో అమెరికా వైస్ ప్రెసిడెంట్ వాన్స్ మాట్లాడిన సమయంలోనే కొన్ని అంశాల పైన స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. అందులో ప్రధానంగా పాక్ లో ఉన్న మసూద్ అజార్ తో పాటుగా టాప్ ఉగ్రవాదులను అప్పగించా లనేది ప్రధాన డిమాండ్ గా ఉంది. అదే సమయంలో పీఓకే ను పాక్ ఖాళీ చేయాల్సిందేనని మోదీ తేల్చి చెప్పినట్లు సమాచారం.

పాక్ మళ్లీ రెచ్చగొడితే

కాల్పుల విరమణ నిర్ణయం తరువాత భారత్ సరిహద్దు ప్రాంతాల్లో రెచ్చగొట్టే చర్యలకు దిగింది. డ్రోన్లతో దాడులకు ప్రయత్నించింది. భారత సైన్యం వాటిని ధీటుగా తిప్పి కొట్టింది. ఇక, ఎలాంటి షరతులు లేకుండా చర్చలు జరగాలని ఒప్పందంలో భారతదేశం స్పష్టంగా చెప్పింది. కాల్పుల విరమణ ప్రాధాన్యతగా అంగీకారాన్ని పాకిస్తాన్ తెలిపింది. ముందస్తు, తదుపరి షరతులు లేకుం నే చర్చలు జరగాలని భారత్ స్పష్టం చేసింది. కాల్పుల విరమణ వేళ జరుగుతున్న ఈ చర్చల్లో భారత్ తమ వైఖరి స్పష్టం చేసేందుకు సిద్ధం అవుతోంది. ఉగ్రవాదుల విషయంలో భారత్ కఠినం ఉంటామనే సంకేతాలు ఇవ్వనుంది. ఇదే సమయంలో పాక్ లో ఆశ్రయం పొందిన ఉగ్రవాదులను అప్పగించే అంశం పైన భవిష్యత్ లోనూ పట్టుబట్టాలని భావిస్తోంది. దీంతో, చర్చలకు ముందే భారత్ డీజీఎంఓ మీడియా సమావేశంలో తమ వైఖరి స్పష్టం చేయనున్నారు. దీంతో, ఈ రోజు కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది.

### మా పోరాటం ఉగ్రవాదులపైనే..

# పాక్ నష్టానికి బాధ్యత వారిదే

మొదటి పేజీ తరువాయి




దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు.

పీవోకేలో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతం: ఏకే భారతి

"పాకిస్థాన్, పీవోకేలో ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేశాం. పీవోకేలో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైంది. ఉగ్రవాదుల శిబిరాలే లక్ష్యంగా మనం యుద్ధం చేశాం. అత్యాధునిక క్షిపణి రక్షక వ్యవస్థలతో పాక్ క్షిపణులు, డ్రోన్‌లను తిప్పికొట్టాం. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశాం. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆకాశ్‌ను ఈ ఆపరేషన్‌లో సమర్థంగా వినియోగించాం. పాకిస్థాన్‌కు చెందిన సామాన్య పౌరులకూ ఎలాంటి నష్టం చేయలేదు. అదే సమయంలో పాకిస్థాన్ వైపు నుంచి దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. చైనా తయారు చేసిన పీఎల్-15 క్షిపణిని నేలకూల్చాం. పాకిస్థాన్‌కు చెందిన అనేక డ్రోన్లు, మిస్సైళ్లను కూల్చివేశాం. ఉగ్రవాదంపై పోరాటంలో పాక్ సైన్యం జోక్యం చేసుకుంటే తిప్పికొట్టాం. కరాచీ సమీపంలోని లక్ష్యాలపైనా దాడులు చేశాం" అని ఎయిర్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు.

పటిష్ఠ నిఘాతో దాడులను తిప్పికొట్టాం.. వైస్ అడ్మిరల్ ప్రమోద్

భారత్ వైపు గగనతల దాడులను తక్షణమే పసిగట్టి నిలువరించామని వైస్ అడ్మిరల్ ప్రమోద్ తెలిపారు. ఎయిర్‌క్రాఫ్ట్ కేరియర్లు, రాడార్లు ఉపయోగించామన్నారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని చెప్పారు. డ్రోన్లు, హైస్పీడ్ మిసైళ్లను వినియోగించినట్లు వెల్లడించారు. నౌకాదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగినట్లు పేర్కొన్నారు. "వందల కి.మీ దూరంలో ఉన్న శత్రుసేనల విమానాలను దగ్గరకు రాకుండా అడ్డుకున్నాం. త్రివిధ దళాలు సమన్వయంతో పనిచేశాయి. మన స్వదేశీ ప్రతిస్పందన దాడి వ్యవస్థ చాలా బలమైంది. సైన్యానికి అండగా నిలిచిన 140 కోట్ల మంది ప్రజలకు ధన్యవాదాలు. ఎలాంటి దాడులనైనా తిప్పికొట్టేందుకు సైన్యం సర్వసన్నద్ధంగా ఉంది" అని వైస్ అడ్మిరల్ ప్రమోద్ స్పష్టం చేశారు. కొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చిందని.. ఉగ్రవాదులు అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆర్మీ డీజీఎంవో రాజీవ్ ఘాయ్ అన్నారు.

# సేవారత్న డాక్టర్ నందూరి కార్తీక్ జన్మదిన వేడుకలు

- ఉచిత నేత్ర వైద్య శిబిరం ద్వారా సేవలు
- అనాధ పిల్లలకు వృద్దులకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహణ
- అభిమానుల నుండి శుభాకాంక్షల వెల్లువ



జనం రిపోర్టర్ బాపట్ల జిల్లా వేమూరు మండలం, కోడిపర్రు గ్రామానికి చెందిన కార్తీక్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నందూరి కార్తీక్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మొదట కొల్లిపర మండలం చివలూరు గ్రామంలో ఉచిత నేత్ర వైద్య పరీక్షల శిబిరం ప్రారంభించి 100 మందికి పైగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసి, కళ్ళజోళ్ళు అవసరం అయినవరికి కళ్ళజోళ్ళు అందజేశారు. అనంతరం తెనాలి కటేవరం కాలువ కట్ట వెంబడి నివసించే అనాధ పిల్లలకు మరియు చెంచుపేట లోని అమ్మ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధుల మధ్య కేట్ కట్ చేసి వారికి తినిపించి, వారి మధ్య ఆనందంగా గడిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా కార్తీక్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ నందూరి కార్తీక్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా మంచి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, నిరాశ్రయులు ఎవరు ఆకలితో ఉండకూడదని అలాంటి నిరాశ్రయులకు, అనాధలకు సేవా చేయడానికి కార్తీక్ ఫౌండేషన్ సేవా సంస్థ పనిచేస్తుందని, సంస్థ ద్వారా నిర్వహించే వైద్య సేవలు కూడా ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాలు నిర్వహించిన తన అభిమానులను అభినందించారు.. ఈ కార్యక్రమం లో వైద్య బృందం అన్ని యార్లగడ్డ, సుభాని, యంద్రపాటి అశోక్ కుమార్, కార్తీక్ ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జవహర్ విద్యానికేతన్
## పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
## ఘనంగా గురుపూజ మహోత్సవం



విజయవాడ, శుభోదయం న్యూస్: మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి మండలం ఉండవల్లిలో గల జవహర్ విద్యానికేతన్ పూర్వపు పదవ తరగతి విద్యార్థుల 99 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం మరియు గురుపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పున్నమి రిసార్ట్స్ పక్కన ఉన్న ఆలివ్ ట్రీ హోటల్ నందు ఈ వేడుకలు నిర్వహించారు. మొదటిగా శ్యాంప్రసాద్, చంద్రకళ దంపతులు చేతులు మీదుగా వేదమంత్రోచ్ఛరణలతో జ్యోతి ప్రజ్వలన చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చంద్రశేఖర్, సుబ్బారావు, మనోజ్, శ్యామ్ మాస్టారులు తమకు ఈ 99 బ్యాచ్ అంటే ఎంతో గుర్తుండిపోతుందని ఆనాటి మధుర




జ్ఞాపకాలు మరల గుర్తు చేసుకున్నారు. ప్రిన్సిపల్ శ్యాం ప్రసాద్ యొక్క జీవిత చరిత్రను కళ్లకు కట్టినట్టుగా అద్భుతంగా చిత్రీకరించి ప్రదర్శన చేసినందుకు ఆరు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆకట్టుకున్న చిన్నారి భరతనాట్యం. అలరించిన చరణ్,రాజేష్, ప్రదీప్ వనజ, రజిత, శ్రీ లక్ష్మీల చిన్న నాటక ప్రదర్శన. వేదమంత్రాలు సాక్షిగా కష్టాలు టీచర్లకు దుశాలవాతో సత్కరించి పూలమాలలు వేసి వారికి పాద పూజ చేసి చిరుకానుకను అందజేశారు. చిన్ననాటి స్నేహితులు అంతా ఒకచోట కలిసే సరికి ఆత్మీయ ఆలింగణం చేసుకొని, కన్నీటి పర్యంతమై ఈరోజు జీవితంలోనే మర్చిపోలేని రోజు అని మళ్ళీ మళ్ళీ రాని రోజు అని ఇటువంటి రోజుని తమ జీవితాంతం గుర్తు పెట్టుకుంటామని ఈ కార్యక్రమాన్ని ఎంతో చక్కగా నిర్వహించిన రాంబాబు, ప్రదీపు, రాజేష్, చరణ్ మాధవి పూర్ణిమలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉచితంగా మజ్జిగ పంపిణీ




పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శీనివాసరావు (శుభోదయం నూస్):శీసత్యసాయిఆశీసుతో19వ రోజు దాత గోపవరపుసామ్రాజం వర్ధంతి మరియు దాచేపల్లి రవితేజ పవన్ ధర్మ పతిని యామినీ రాజేశరి సహకారంతో ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

## వీర జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించిన అయోధ్య గేటెడ్ కమ్యూనిటీ రెసిడెన్సి



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : ఆపరేషన్ సింధూర్ తో అహల్గాం బాధితులకు న్యాయం జరిగిందని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరావు అన్నారు ఆదివారం గన్నవరం అయోధ్య గేటెడ్ కమ్యూనిటీ రెసిడెన్సి ఆధ్వర్యంలో భారత్ పాకిస్తాన్ యుద్ధంలో ఇద్దరు అమరులైన వీర జవానులకు చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా ఉమామహేశ్వరవు మాట్లాడుతూ పహల్గాం దాడికి ప్రతీకారం భారతదేశం సింధూర్ ఆపరేషన్ తో పాకిస్తాన్ ను మట్టి కరిపించిన మోడీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.పాకిస్తాన్ భారతదేశంలో ఉగ్రవాద చర్యలు చేపడితే భారతదేశం గుణపాఠం చెప్తుందని ఇదొక హెచ్చరిక అని తెలిపారు కాశ్మీర్ అంతర్జాతీయ సరిహద్దు రేఖలలో కాల్పులకు తెగ బడిన పాక్ సైనికులను భారత ఆర్మీ తిప్పికొడుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన మురళి నాయక్ వీరమరణం పొందుతూ ఆయన ఐదుగురు శత్రువులను హతమార్చి ప్రాణాలు వదిలిన వీర జవాన్ నాయక్ జోహార్లు అర్పి చామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ వి వి ఎస్ ఎస్ రాజు డేగల చిన్న పుల్లయ్య గోపీనాథ్ కేఆర్ దుర్గారావు గోపి రావు అయోధ్య కమ్యూనిటీ రెసిడెన్సి సభ్యులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి విడుదల రజినిపై సీఐ దురుసుగా ప్రవర్తించిన తీరుపై....

### జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి నాయకత్వన ప్లేకార్డులతో నిరసన



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : మాజీ మహిళ మంత్రి విడుదల రజినిని పోలీస్ సిఐ దురుసుగా ప్రవర్తించిన ఘటనపై ఈ రోజు గన్నవరం లోని జడ్పీటీసీ కార్యాలయం వద్దా అన్నవరపు ఎలిజబెత్ రాణి నాయకత్వన వైస్సార్సీపీ శ్రేణులు కార్యకర్తలు ప్లేకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 11 నెలల కాలంలో మహిళలకు రక్షణ లేదన్నారు. వైస్సార్సీపీ రాష్ట్ర నాయుకురాలు, మాజీ మహిళ మంత్రి విడుదల రజిని శనివారం నాడు కారులో కూర్చున్నా ఆమెను పోలీసులు చెయ్యి పట్టుకొని క్రిందకు లాగటం చాలా సిగ్గు చేటని అన్నారు ఈ ఘటనకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంన్ని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం తడికొండాలో అర్ధ రాత్రి పూట వైస్సార్సీపీ ఎంపీటీసీ దళిత మహిళ కల్పన ఇంటికి రాత్రి సమయంలో పోలీసులు వెళ్లి ఆమెను అరెస్టు చేస్తున్నామని అనగా ఆమే చిర కట్టుకొని వస్తాను అన్న వినకుండా పోలీసులులాక్కువేళ్లారన్నారు.కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదన్నారు.మహిళలపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని కూటమి ప్రభుత్వం చుస్తున్నారని, గన్నవరం నియోజకవర్గంలో ఇప్పటికే ఇద్దరు వైస్సార్సీపీ మహిళలను 80 రోజులు జైల్లో పెట్టారని రాష్ట్రము లో చాలా మంది వైస్సార్సీపీ మహిళలను జైలుకు పంపారాని ఇంతకన్నా మీరు చేయగగింది ఏమి లేదని తొందరలోనే ప్రజలు మీకు గుణపాఠం చెపుతారని ఆమే అన్నారు.ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ వార్డ్ మెంబర్ రత్న మాల, వైస్సార్సీపీ జిల్లా నాయుకులు వైస్సార్సీపీ మైనార్టీ రాష్ట్ర నాయుకులు చిన మస్తాన్,కాట్రూ ధర్మరావు,అన్నవరపు జయ లక్ష్మి, అన్నవరపు రజిత,వి పద్మ,కె రజిని,పూజిత, వి శిరి,సురేష్, వైష్టనవి,జారీష,

## గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించండి -
## కొండి శెట్టి సురేష్ వినతి



విజయవాడ, శుభోదయం న్యూస్: వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ నీ కలిసి గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించవలసిందిగా వినతిపత్రం అందజేసిన కొండి శెట్టి సురేష్ బాబు అధ్యక్షులు జాతీయ ఆర్ఎంపీ పి.ఎం.పి సంఘాల సమైక్య విజయవాడ వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి చాలా పవిత్రమైంది...ఎంతో చిత్తశుద్ధితో నిర్వహించాలి.దేశ రక్షణకు పాటుపడే సైనికులతో సమానంగా నర్సులు సేవలందించాలి.రోగులకు చిరునవ్వుతో సేవలందించి వారిని చిరునవ్వుతో పంపించేలా పనిచేయాలి.మొదటిసారిగా ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డుల ప్రదానం.కరుణ, సానుభూతి, మానవత్వం, అంకితభావాల మేలు కలయికకు నామధేయమే నర్సులు.తమ పవిత్ర వృత్తికి న్యాయం చేస్తున్నామా లేదా అనేది ఆత్మ విమర్శ చేసుకోవాలి.నర్సింగ్ రంగంలో సేవల్ని ప్రోత్సహించేందుకు భవిష్యత్తులోనూ అవార్డుల ప్రదానం.అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్.నర్సింగ్ రంగంలో అత్యంత ప్రతిభ కనబర్చిన ఐదుగురికి ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డుల్ని ప్రదానం చేసిన మంత్రి.ఆంధ్రప్రదేశ్ నర్సెస్ మరియు మిడ్‌వైవ్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం.మంత్రి చేతుల మీదుగా అవార్డుల్ని అందుకున్న...విశాఖపట్నం ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సత్యవల్లి, విశాఖపట్నం అమెరికన్ ఎన్ ఆర్ ఐ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సిబా ఫ్రాన్సిస్, రేణిగుంట పిహెచ్‌సి ఎంపిహెచ్‌డబ్ల్యు పి.రోహిణి, జంగారెడ్డిగూడెం ఎన్ఎంఎన్ ఏరియా ఆసుపత్రి స్టాఫ్ నర్సు మేడిడి నిరిక్షణా కుమారి, తిరుపతి పద్మావతి నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.గంగాభవాని

## తీగలేరుతోనే ఈ ప్రాంతం సస్యశ్యామలం



ఎర్రగొండపాలెం, నియోజకవర్గ ఇన్చార్జి - కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): తీగలేరుతోనే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని తీగలేరు సాధన సమితి సభ్యులు జి.వి.గురునాధం,కె.జానకి రఘు అన్నారు. పుల్లలచెరువు మండలంలోని కవలకుంట్ల గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యం లో పోస్ట్ కార్డు ఉద్యమం,సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా గురునాధం,రఘు మాట్లాడుతూ, ఈ ప్రాంతం లో సాగు,తాగు నీటి కి రైతులు,ప్రజలు తీవ్ర ఇబ్బందుల నెదుర్కొంటున్నారని వారన్నారు.పశువులకు గ్రాసం,నీరు లేక పశుపోషకులు వాటిని కబేళాలకు తరలించే పరిస్థితి ఉత్పన్నమైందన్నారు. బోర్లలో వెయ్యి అడుగుల మేర బోరు వేసినా నీరు రాని పరిస్థితి ఏర్పడిందన్నారు.తాగు,సాగు నీటికి గడ్డు పరిస్థితి ఏర్పడిందన్నారు.కరువు కాటకాలకు నిలయంగా మారిందన్నారు. ఈ ప్రాంతం కరువు,కాటకాల నుండి బయటపడాలంటే ఈ ప్రాంతానికి తీగలేరు కాలువే శరణ్యమన్నారు.మండలంలో 11,500 ఎకరాలకు సాగునీరు,45 గ్రామాలకు తాగునీరు అందుతుందన్నారు.తీగలేరు కాలువ ను పుల్లల చెరువు లోని చిన్న కండ్లేరు రిజర్వాయర్ వరకు పొడిగించి,నిధులు మంజూరు చేసి,కాలువ పనులు చేపట్టాలని వారు కోరారు..ఈ కార్యక్రమంలో తీగలేరు సాధన సమితి సభ్యులు,కొర్లకుంట జానకిరఘు, కుందూరు కోటి రెడ్డి,నారు కేశవరెడ్డి, ఆవుల వెంకటరెడ్డి, నారు వెంకటరెడ్డి, నారు రామిరెడ్డి, శనగ పిచ్చిరెడ్డి,, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## కేజీబీవి, రాతన
## ఆశ్రమ పాఠశాలలో సొల్యూషన్ పిచకారి...
## దోమల రాకుండా మందు జాగ్రత్తగా పిచకారి...
## మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రమైన తుగ్గలి కేజీబీవీ, రాతన ఆశ్రమ పాఠశాలల్లో సోమవారము మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాఠశాలలో ఉన్న రూములన్నిటికీ సొల్యూషన్ పిచికారి చేసినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలకోట నుండి తప్పించుకోవడానికి ఈ సొల్యూషన్ పిచికారి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మలేరియా ఇతర అంత వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్య పాఠశాలల్లో పిచాకారి చేయడం జరిగిందన్నారు. పిచకారి వల్ల దోమలు నుండి తప్పించుకోవచ్చు నన్నారు. ఈ కార్యక్రమంలో సుపర్వేజర్ నాగమ్మ, ఆరోగ్య కార్యదర్శి మహాలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## 14 నుండి పెండేకల్లు ఆర్ఎస్ లో దస్తగిరి స్వామి ఉరుసు..



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ గ్రామం వెలసిన శ్రీ శ్రీ శ్రీ హజరత్ సయ్యద్ మహబూబ్ సుభాహాని దస్తగిరి స్వామి ఉరుసు ఈనెల 14 నుండి 16 వరకు జరుగుతున్నట్లు గ్రామ పెద్దలు సోమవారము తెలిపారు. 14 గంధం, 15 ఊరుసు, 16 న జియారత్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమాలకు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదము పొందాలని గ్రామ పెద్దలు తెలిపారు.

## సచివాలయంలో చోరీకి యత్నం
## సచివాలయం తలుపులు పగలగొట్టిన దుండగులు
## ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం



నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, మే 12 (శుభోదయం న్యూస్) :సచివాలయం తలుపులు పగలగొట్టి చోరీకి ప్రయత్నం చేశారు గుర్తు తెలియని దుండగులు.ఈ విషయం సోమవారం సాయంత్రం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మండల కేంద్రం నల్లచెరువు సచివాలయం-2లో దుండగులు తలుపులు పగలగొట్టి చోరీకి ప్రయత్నం చేశారు.అయితే ప్రయత్నం విఫలం అవ్వడంతో వెనుతిరిగారు.ఈ ప్రయత్నంలో సచివాలయం తలుపులు దెబ్బతిన్నాయి.శని,ఆదివారాలు వరుసగా రెండు రోజులు సెలవు దినాలు కావడంతో ఈ సంఘటన జరిగి ఉండవచ్చునని అధికారులు వాపోతున్నారు.సోమవారం ఉదయం సచివాలయ సిబ్బంది కార్యాలయానికి వచ్చి తలుపులు తీయగా తలుపులు పగలగొట్టినట్లు అనుమానం వచ్చిందనీ పేర్కొన్నారు.ఈ విషయాన్ని సచివాలయ సిబ్బంది సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఉన్నతాధికారుల సైతం ఈ విషయాన్ని కాస్త గోప్యంగా ఉంచే ప్రయత్నం చేశారు.అయితే ఆ నోట ఈ నోట నాని అది కాస్త మీడియా దృష్టికి చేరింది.దీనిని పరిశీలించిన ఉన్నతాధికారులు గుర్తుతెలియని దుండగులు దొంగతనానికి ప్రయత్నించినట్లు తెలిపారు.ఈ క్రమంలోనే సచివాలయం తలుపులు బాగా దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు.సచివాలయం తలుపులు దెబ్బ తినడంతో తలుపులు మూయడానికి కూడా అవకాశం లేకుండా పోయిందని తెలిపారు.వాటిని మరమ్మతులు చేయించి సాయంకాలం సచివాలయం తలుపులు మూసినట్లు పేర్కొన్నారు.ఈ ఈ విషయాన్ని సంబంధిత ఎంపీడీవో,పంచాయతీ కార్యదర్శి పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.అధికారుల వివరాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.అయితే ప్రభుత్వ కార్యాలయాలు ఒకటి కాదు రెండు కాదు వరుసగా నాలుగు కార్యాలయాలు ఉన్నప్పటికీ ఏ ఒక్క కార్యాలయంలో కూడా సీసీ కెమెరాలు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.గతంలో కూడా ఇదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలోనూ,పంచాయతీ కార్యాలయంలో దుండగులు దొంగతనాలకు ప్రయత్నించిన విషయం తెలిసిందే.సచివాలయాలలో విలువైన కంప్యూటర్లు,ఫర్నిచర్, ఫైల్స్ తదితర విలువైన సామాగ్రి ఉంటుందని దొంగతనం జరిగి ఉంటే ప్రభుత్వ ఆస్తికి నష్టం వాటిల్లి ఉండేదని మండలం ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కార్యాలయాల్లో లేక,సమీపంలో ఎక్కడైనా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దుండగల ఆట కట్టించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి: జిల్లా కలెక్టర్ రాజకుమారి.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): సోమవారం కలెక్టర్ ఛాంబర్ హౌసింగ్, పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా జూన్ 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇళ్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లాకు కేటాయించిన 9432 గృహాల లక్ష్యాన్ని ఇళ్ల నిర్మాణాలను మే 31వ తేదీలోగా పూర్తి చేయాలని హౌసింగ్ ఇంజనీర్లు ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. కేటాయించిన లక్ష్యంలో ఇప్పటివరకు 2857 ఇళ్లు పూర్తి చేశారని మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు పూర్తిస్థాయి శ్రద్ధ పెట్టాలని సూచించారు. రూఫ్ స్థాయిలో ఉన్న 1804, రూఫ్ కాస్ట్ లో వున్న 592 గృహాలు వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణాల ప్రకటిపై ప్రతివారం సమీక్షిస్తానని వారం వారం ప్రగతి కనపడేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి అదనంగా ఇస్తున్న ఆర్థిక ప్రోత్సాహాన్ని ఎస్సీ, బీసీలకు 50వేలు, ఎస్టీలకు 75వేలు, చెంచు పివిటిజిలకు లక్ష రూపాయలు ఇచ్చే అంశాన్ని లబ్ధిదారులకు వివరించి ఇళ్ల నిర్మాణాలకు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.

## శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి రథోత్సవం



(శుభోదయం న్యూస్):బాపట్ల పట్టణంలో అంగరంగ వైభోగంగాను శోభాయమానంగాను జరిగిన శ్రీమత్ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి 1432 వ బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగిన దివ్య రథోత్సవ కార్యక్రమంలో మాజీ సైనికులతో కలిసి ఆ భావదేవుని సేవలో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, తోట దుర్గా రావు, పసుపులేటి ప్రసాద్, మున్నం రాంప్రసాద్ రెడ్డి, బసివి రెడ్డి, పీతా సారధి, రుక్మధర రావు, ఎస్బిఐ స్వాములు, రాయపూడి శ్రీనివాసరావు, ఆట్ల మురళీ రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## బాపట్ల శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామి వార్ల 1432వ నవావహ్నిక బ్రహ్మోత్సవాలు



(శుభోదయం న్యూస్):రథోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల శసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య, బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ శాసనమండల సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్, బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ



సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, ఇతర ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు,

## అక్రమంగా ఎర్రచందనం ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు మండల ఎస్సై మహమ్మద్ రఫీ



సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): అక్రమంగా ఇసుక, ఎర్రచందనం, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా చర్య తప్పవని ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో మండల ఎస్సై మహమ్మద్ రఫీ సోమవారం మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా ఎర్రచందనం రవాణా పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని మండల ఎస్సైమహమ్మద్ రఫీ హెచ్చరిక జారీ చేశారు కొండ సంపద, అక్రమ ఇసుక రవాణా జరగకుండా కొన్ని సమసాత్మక స్థావరాలలో నిఘా ఏర్పాటు చేశామని పెన్నా పరివాహ ప్రాంతాలలో అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతున్నట్లు స్థానికుల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని కొన్ని పెన్నా పరివాహ ప్రాంతాలలో ఇసుక రవాణా జరగకుండా దాడులు నిర్వహిస్తామని పల్లె ప్రాంతాలలో అనుమానిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే సమాచారం తెలపాలని మండల వాసులకు తెలియజేశారు అక్రమ ఇసుక, రవాణా, ఎర్రచందనం రవాణా పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ మహమ్మద్ రఫీ అన్నారు.

## కట్టుదిట్టంగా ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు




సిద్ధవటం, మండల విలేకరి - జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని కడప చెన్నై జాతీయ రహదారి పక్కన ఉన్న జేఎంజె జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు కట్టుదిట్టంగా జరిగాయి.సిద్ధవటం మండలం జె ఎం జె గర్ల్స్ జూనియర్ నందు ఈరోజు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఎగ్జామ్ తెలుగు పరీక్షకుగాను 102 మంది విద్యార్థులకు 98 మంది విద్యార్థులు హాజరైనారు. నలుగురు విద్యార్థులు పరీక్షకు గైర హాజరైనట్టు సమాచారం పరీక్షలు ప్రశాంతంగా జరిగినవి. స్థానిక మండల ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో ముందు జాగ్రత్తపోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ (టైలరింగ్) కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల పట్టణంలో బీసీ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ హై స్కూల్ లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ (టైలరింగ్) కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ కుట్టు మిషన్ నేర్చుకోవడం ద్వారా ఉపాధి అవకాశం లభిస్తుందని ఆదాయానికి ఇది ఎంతో ఆర్థికంగా ఆసరాగా ఉంటుందన్నారు.బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంలో ఆసక్తి ఉన్న మహిళలు వారి పేర్లను నమోదు చేసుకొని ఉచిత కుట్టు మిషన్ నేర్చుకోవాలని తెలిపారు. 90 రోజులు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని,ఎవరికైతే ఈ కార్యక్రమంలో 80 శాతం హాజరు ఉంటుందో వారికి ఉచితంగా కుట్టు మిషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.కావున ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్, కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాల సూపర్వైజర్ బాల హుస్సేన్ , మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎం అసదుల్లా ,11వ వార్డు టిడిపి ఇన్చార్జి కట్టెల అఫ్జల్ బాషా , మా భాష ,కరిముల్లా , ఫారత్ , గుర్రప్ప మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హెచ్ఎల్ లో ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మటి శివకుమార్, (శుభోదయం న్యూస్), మే 12: హెచ్ఎల్ లో బుద్ధ పూర్ణిమ ను పురస్కరించుకొని ఈరోజు హెచ్ ఎల్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమానికి హెచ్ ఎల్ డీజీఎం హెచ్.ఆర్ సూర్యకుమార్ రౌత్ విచ్చేసి బుద్ధుడికి పూలతో నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు బోధించిన సూత్రాలు ప్రపంచంలో అందరు పాటిస్తున్నారు అని శాంతిని నెల కొల్పడంలో ఆయనను మించినవారు లేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో హెచ్ఆర్ సియం జలర్ ప్రహ్లాద్, సీనియర్ మేనేజర్ సత్యనారాయణ, రికగ్నైజ్డ్ రిక్రగ్నైజ్డ్ యూనియన్ అధ్యక్షులు వెంకటాద్రి, గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ర నాగరాజు, అసోసియేషన్ అధ్యక్షులు పట్టు రమేష్ కుమార్, ప్రధానకార్యదర్శి శశికుమార్, ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చూడమన్, రవికుమార్ మధిరాజ్, శ్రీనివాస్ బాబు, నాగార్జున, విజయశ్రీ, పద్మలక్ష్మీ, తిమ్మయ్య, విప్లవ్,ప్రేమ్, మురళి, రామకృష్ణ, శ్రీధర్,రమేష్,జోగారావు, ప్రవీణ్, రాంబాబు, బిలియా తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలలో చిప్పకుర్తి శ్రీనివాస్ కు ఆత్మీయ సత్కారం...



శుభోదయం న్యూస్, :మంచిర్యాల జిల్లా...మంచిర్యాల జిల్లాకు చెందిన ప్రముఖ చిత్రకారుడు, చిత్ర కళా ఉపాధ్యాయుడు, చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్, సామాజిక వేత్త చిప్పకుర్తి శ్రీనివాస్ కి ఏలూరు లో జరిగిన శ్రీశ్రీ కళావేదిక, ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలలో... శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు కత్తిమండ




ప్రతాప్ కుమార్, తదితర ప్రముఖుల చేతుల మీదుగా అభినందన జ్ఞాపక, ప్రశంసాపత్రం అందించారు.. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా పలు రాష్ట్రాల నుండి వివిధ రంగాల్లో సేవ చేసిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు... శ్రీనివాస్ చిత్రకళా రంగానికి, తనదైన శైలిలో సేవ చేస్తూ ఎంతో మందికి చిత్ర కళలో శిక్షణ ఇస్తున్నారు... ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ కుమార్ తో పాటు అతిథులు శ్రీనివాస్ ని అభినందించి ఘనంగా సన్మానించారు... మంచిర్యాల జిల్లాలోని చిత్రకారులు, ప్రముఖులు శ్రీనివాస్ కి అభినందనలు తెలిపారు... శ్రీనివాస్ సొసైటీ బాధ్యులకు, చిత్రకారులకు మరియు ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు...

## శ్రీ సీతారామచంద్ర స్వామి బుట్టాయిగూడెం దేవాలయానికి... మెటీరియల్ ఆర్థిక సహాయం చేసిన మరుగోని రాజు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన మరుగోని రాజు బుట్టాయిగూడెం లో ఉన్నా శ్రీ సీతారామ దేవాలయం లో శ్రీ కొండగట్టు అంజన్న స్వాములు లకు మండల దీక్ష అర్థ మండల దీక్ష స్వాములు లకు బుట్టాయిగూడెం దేవాలయం లో బిక్ష చేయడానికి కూడా ఎలాంటి సౌకర్యాలు లేవు అందువలన కావున స్వాములులు అందరం వెళ్లి అడగగా వెంటనే మరుగోని రాజు మెటీరియల్ ఈయనా వారితో స్వాములు రేకుల షెడ్డు నిర్మించుకోవడం జరిగిందిస్వాములు అందరు కలిసి రేకుల షెడ్డు నిర్మించుకోవడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్రఅంబేద్కర్ యువజన సంఘం ములుగు జిల్లా కన్వీనర్ గుండాల రఘు నియామకం



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):తెలంగాణ రాష్ట్రఅంబేద్కర్ యువజన సంఘం ములుగు జిల్లా నియోజకవర్గ కన్వీనర్ గా ములుగు మండలం కాశిందేవిపేట గ్రామానికి చెందిన గుండాల రఘును నియమించడం జరిగింది. నిన్న హైదరాబాదులో జరిగిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 33 జిల్లాల నియోజకవర్గ కన్వీనర్ల ఎంపిక కోసం హైదరాబాదులోని సర్వలోక్ కాంప్లెక్స్ లో పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సమావేశ ప్రాంగణంలో 33 జిల్లాల నియోజకవర్గాల కన్వీనర్ల ఎంపిక కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షుడు ని హెచ్ అవిలయ్య అధ్యక్షతన వ్యవస్థాపక అధ్యక్షులు జేబీ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ 33 జిల్లాల నియోజకవర్గ కన్వీనర్ల కు నియామక పత్రాలు అందజేసి వారిని గ్రామాలలో అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేసి మండల కమిటీలను ఎంపిక చేయాలని పిలుపునిచ్చారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల అభ్యున్నతి కోసం ఈ కమిటీలు నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కన్వీనర్ గా గుండాల రఘు ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. నాకు రాష్ట్ర కమిటీ ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు వ్యవస్థాపక అధ్యక్షులు జేబీ రాజు మరియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అవిలయ్య మరియు ప్రధాన కార్యదర్శి నాగరాజు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిద్దెపాక ఎల్లయ్య ములుగు జిల్లా అధ్యక్షుడు నక్క బిక్షపతి మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దికొండ కాంతారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుండి అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు జనగాం రవీందర్ దులగొండ సాంబశివరావు గంగిరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూములు పెద్దల పాలు ఎంఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర శ్రీనివాస్




పెద్దపల్లి జిల్లా, శుభోదయం న్యూస్ మే -12: పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రోజు ప్రజావాణిలో కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన తాండ్ర శ్రీనివాస్.పెద్దపల్లి మండలం లో ఏండ్ల తరబడి వెనుకబాటుతనానికి గురై సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ఎస్ సి మాదిగ కులస్తులైన నిరుపేదలకు పెద్దపల్లి మండలంలోని గౌరెడ్డిపేట, కొత్తపల్లి గ్రామాల్లో గత 20 సంవత్సరాల క్రితం అసైన్మెంట్ ప్రభుత్వ భూములు కేటాయిస్తే, ఆ భూములపై కొందరు భూస్వాములు కన్నుపడి కదని ఎం ఆర్ పీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు.తాండ్ర శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.వారికి కేటాయించిన భూములను, అతి తక్కువ ధరలకు కాజేస్తున్నారని.పేదలకు ఇచ్చిన భూములను భూస్వాములు పేరుమీద అక్రమ పట్టాలు చేపిస్తున్నారని అన్నారు.భూ బదిలీ నియంత్రణ చట్టం 1959 ప్రకారం, వారసత్వ సెక్షన్ 42 ప్రకారం వేరే వారికి అమ్మడానికి, కొనడానికి వీలు లేనప్పటికీ, చట్టాలను అతిక్రమించి భూములు కాజేసిన వారి వివరాలు గ్రామాల వారిగా సేకరించి అట్టి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బీసీ వారికి గాని ప్రభుత్వ కానీ ఉపయోగించాలిందని, తమరికి ప్రజా ప్రయోజనాల కోసం విజ్ఞప్తి చేస్తున్నాను.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పీ ఎస్ సీనియర్ నాయకులు కల్లల మల్లేష్, ఎం ఆర్ పీ ఎస్ సీనియర్ నాయకులు నేరువట్ల రామస్వామి. మండల్ ఇంచార్జి అంబాల నరేష్, టవున్ అధ్యక్షులు. పెర్క సాగర్ పాల్గొన్నారు.

## రామగుండం నియోజకవర్గం అభివృద్ధికి రూ.3 కోట్లు కేటాయింపు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం, మండలం రిపోర్టర్ - తిరుపతి, శుభోదయం న్యూస్ : ఈమేరకు సోమవారం రోజున హైదరాబాద్ లోని సచివాలయంలో రోడ్లు, భవనాలు, మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసి రామగుండం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు బడ్జెట్ కేటాయించాలని కోరగా, సానుకూలంగా స్పందించిన మంత్రి ఆ పనులకై దాదాపు 3కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ సమీపంలోని రాజీవ్ రహదారిపై సిమ్స్ కాలేజీని దాని అనుబంధ



గల జిజిహెచ్ ఆసుపత్రిని కలుపుతూ ఫుట్ ఓవర్ బ్రిడ్జి మరియు సిమ్స్ కాలేజ్ ముందర అందమైన ముఖద్వారాన్ని నిర్మించుటకై దాదాపుగా రూ.3 కోట్ల రూపాయలు అవసరమవగా, సంబంధిత మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని కలిసి ఆ పనుల గురించి తెలుపగా వెంటనే సానుకూలంగా స్పందించి డబ్బులు కేటాయించినందుకు వారికి రామగుండం నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదములు తెలియజేయడం జరిగిందని, అనంతరం రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి ని కలిసి పనుల గురించి తెలియజేయడం జరిగిందని అన్నారు.ఎమ్మెల్యే గారి వెంట ఆర్ఎంసి ఎస్సీ విభాగం అధ్యక్షులు తాళ్లపల్లి యుగేందర్ మరియు తదితరులున్నారు.

## మూలమలుపుల వద్ద రోడ్లకు ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలి : సిపిఎం



వలిగొండ మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో పోచంపల్లి వెళ్లే రోడ్డు మార్గంలో రోడ్లకు ఇరువైపులా భారీగా పెరిగి ప్రమాదాలకు కారణమవుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.సోమవారం సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంగెం నుండి పోచంపల్లికి వెళ్లే రోడ్డు మార్గంలో మూలమలుపుల వద్ద భారీగా చెట్ల కొమ్మలు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గతంలో అనేకమంది ప్రయాణికులు ఈ రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించి గాయాలపాలయ్యారని ప్రజల ప్రాణాలు పోకముందే అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకరంగా మారిన చెట్ల కొమ్మలను తొలగించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించాలని ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి ఫీవనబోయిన జంగయ్య,పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు సాయి రెడ్డి, వన్నాల పాండు రెడ్డి, చేగురి నరసింహ, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం భూ లక్ష్మమ్మ దేవాలయంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), మే12:కంటోన్మెంట్ ఎనిమిదో వార్డ్ పరిధిలోని బొల్లారం డౌటన్ బజార్ శ్రీ భూలక్ష్మి దేవాలయములో బుద్ధ పౌర్ణమి పూజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు భక్తులు అధిక సంఖ్యలో అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ నరసింహన్ కన్నన్ ఆధ్వర్యములో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.అనంతరం డాక్టర్ నరసింహన్ కన్నన్,యూత్ నాయకులు అరవింద్ మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా ప్రతి నెల పౌర్ణమి పూజలను పురస్కరించుకొని వందలాది మంది భక్తులకు అన్నదానం చేపడుతున్నట్లు తెలిపారు.శక్తివంతమైన అమ్మవారు భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే అమ్మవారుగా ప్రజలందరూ అత్యంత దైవ భక్తి శ్రద్ధలతో కొలుస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరహరి, నాగేందర్, సతీష్, గాంధీ, తరుణ్, పూర్ణచందర్, దత్తు, రషీద్, ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**ముటుకులోజు దయాకర చారి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చౌటుప్పల్**



చౌటుప్పల్, మే 12 శుభోదయం న్యూస్: కెసిఆర్ కంటే ఎక్కువ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇస్తారని మార్పు ఇచ్చారు కాంగ్రెస్ నాయకులు 6 గ్యారంటీలు వంద రోజులలో అమలు చేస్తామని గల్లి గల్లి తిరిగి ప్రతి మహిళకు ప్రతినెల 2500 ఇస్తామని వృద్ధాప్య పింఛన్లు 4000 ఇస్తామని వికలాంగులకు 6000 ఇస్తామని రైతుబంధు ఎకరాకు 15000 ఇస్తామని కౌలు రైతులకు 15000 ఇస్తామని కూలి రైతులకు 12000 ఇస్తామని రైతు బీమా 6 లక్షలు ఇస్తామని అన్ని వడ్లకు క్వింటాలకు 500 బోనస్ ఇస్తామని కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇస్తామని సంవత్సరంలోపు ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని సంవత్సరంలోపు 2 లక్షల ఉద్యోగాలు వేస్తామని దళిత బంధువు 12000 ఇస్తామని జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని మెగా డీఎస్సీ 25 వేలు ఇస్తామని నిరుద్యోగ భృతి 4000 ఇస్తామని ప్రతి విద్యార్థినికి ఐదు లక్షల భరోసా కార్డు ఇస్తామని విద్యార్థినీలకు స్కూటీలు ఇస్తామని ప్రజలకు చెప్పారు గ్యారెంటీ ల వలన అధికారంలోకి వచ్చారు ఇప్పుడు ప్రజల నెత్తిలో భస్మాసుర హస్తం పెడుతున్నారు మాటలే తప్ప చేతలు లేకపాయ అభివృద్ధి సంక్షేమం చేయలేక ప్రజలకు మాయమాటలు చెప్పి తప్పించుకుంటున్నారు అని ముట్టుకులోజు దయాకర్ చారి అన్నారు.

## నాలుగు లేబర్ కోడుల రద్దుకై మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) : వేతనాల పెరుగుదలకై మరియు కార్మిక హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడుల కు వ్యతిరేకంగా మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్జీవన్ డివిజన్ పరిధిలోని 2. ఇంక్లైన్ గని వద్ద సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కుల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ గేట్ మీటింగ్లో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ , టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు ఎస్ రవీందర్, టీఎస్ యుఎస్ నాయకులు ఫయాజ్ బేగ్, తదితరులు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ 2025 మే 20 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సింగరేణిలో కొత్త భూగర్భ జనులు ఏర్పాటు చేయాలని సింగరేణి బ్లాకులను ప్రైవేటు పరం చేయకుండా సింగరేణి నిర్వహించాలని బొగ్గు ఆధారిత పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి అవకాశాలను పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు సింగరేణి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచడంలో కోలిండియా ఒప్పందాలు కార్మిక చట్టాలు చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కోల్ ఇండియా కాంట్రాక్టు కార్మికుడికి రోజుకు 1250/- రూపాయలు చెల్లిస్తుంటే సింగరేణిలో 526/- రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.మే 20న దేశవ్యాప్త సమ్మెలో సింగరేణిలో పనిచేస్తున్న పర్మనెంట్ , కాంటాక్ట్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. సమ్మె ప్రచారంలో భాగంగా జరిగిన గేట్ మీటింగ్లో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్ ఎం ఎస్ నుండి కొమరయ్య, శ్రీధర్ రాజేష్, ఐ ఎఫ్ టి యు నుండి ఈ నరేష్ , ఈదునూరి రామకృష్ణ , బి రాజేశం, ప్రసాద్, ఎం కొమరయ్య, ఎల్ల రవికుమార్, టీ ఎస్ యు ఎస్ ఫయాజ్ బేక్, టి ఎన్ టి యు సి నుండి రాజబాబు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా గౌతమ బుద్ధుడి బోధనలు ఆచరణ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) మే -12: సోమవారం రోజున ఎలిగేడు మండలంలోని దూళికట్ట బౌద్ధ క్షేత్రంలో 2569 గౌతమ బుద్ధ పూర్ణిమ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గౌతమ బుద్ధుడి ఆలోచన విధానాన్ని ఆచరించడం అభినందనీయమని వారి ఆశయాలు నేడు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్నాయని అన్నారు. బుద్ధ క్షేత్రానికి రావడానికి రహదారి సరిగా లేదని తెలిపారని,రానున్న రోజుల్లో తారు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బుద్ధపూర్ణిమ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దేవా శ్రీనివాస్ సదాశయ ఫౌండేషన్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నేత్ర, అవయవ, శరీర, దాతల సంఘం సహకారంతో తన మరణానంతరం అవయవ దానం చేస్తానని ముందుకు రావడంతో వారికి అవయవ దాన పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో బౌద్ధ మత సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సైనికుల క్షేమం,ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు చేస్తున్న భాజపా నాయకులు.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):అందరికీ నమస్కారం దేశ సరిహద్దుల్లో దేశ భద్రత కోసం దేశ ప్రజల కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా దేశ సరిహద్దుల్లో పోరాటం చేస్తున్న సైనికుల ఆరోగ్య, వారి క్షేమం కోసం దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు ఈ రోజు బీర్కూర్ మండల కేంద్రంలో శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది గత కొన్ని రోజుల క్రితం పాక్, భారత్ మధ్య జరిగిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన సైనికులు ను దేశ ప్రజలు ఎప్పటికీ మర్చి పోరు అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగేశ్ సాయి కిరణ్ మాట్లాడుతూ పాకిస్తాన్ చేసిన దాడులకు కి భారత్ సమర్థవంతంగా ఎదురు కొంటున్నది భారత్ కొట్టిన దెబ్బ కి పాకిస్తాన్ కోలుకోడానికి కొన్ని ఏళ్లు పడుతుంది అన్నారు అలాగే దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు మన దేశానికి ప్రధాని గా ఉండడం ఎంతో అదృష్టం అన్నారు ఈ రోజు ప్రపంచ దేశాలు మొత్తం భారత్ దేశం పైపు చూస్తున్నాయి దానికి కారణం నరేంద్ర మోడీ గారు అని అన్నారు పాక్ ఆక్రమిత కాశ్మీర్ %జూళీన% నీ స్వాధీనం చేసుకుంటున్నా%ళీ జూళీన% నీ భారత్ కి అప్పగించాలని నిన్న దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు చెప్పిన మాటలు రానున్న కాలంలో భారత దేశం అఖండ భారత్ ఏర్పాటుకు శుభ సూచిక అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేశ్ సాయి కిరణ్ మండల ఉపాధ్యక్షుడు చెపురీ హన్మాన్లు, బిజెపి సీనియర్ నాయకులు మేత్రి సాయిలు, బీర్ గోండ, సాయి బాబా, వడ్ల బస్వరాజు, పండారి, ఉప్పు శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## కార్మికుల సమస్యల్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలి ఈటెల రాజేందర్ కి వినతి పత్రం అందజేసిన బడేసాబ్



సంస్థాన్ నారాయణపురం మే 12 (శుభోదయం న్యూస్): మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు మాజీ మంత్రి వర్యులు ఈటెల రాజేందర్ ని తెలంగాణ తుర్క కాశ కార్మికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ షమీర్ పేట లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎన్టీవీ డిబెట్ లో మాట్లాడినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించడం జరిగింది.అనంతరం తెలంగాణ తుర్క కాశ సమస్యలు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని అలాగే పార్లమెంట్లో మా కార్మికుల సమస్యల పై తమ గొంతు గట్టిగా వినిపించి మా కార్మికులకు అండగా నిలబడాలని వినతి పత్రం అందజేశారు.అనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ స్పందిస్తూ తుర్క కాశ కార్మికులు బండలు కొట్టుకుంటూ జీవనం కొనసాగిస్తు కాలం వెల్లదీస్తున్నారు అని అన్నారు.వారికి కేంద్ర ప్రభుత్వ అండగా నిలబడుతుందని అని భరోసా కల్పిస్తూ రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం మండలం రిపోర్టర్ షేక్ కైసర్, పుట్టకుంట జానీ పాల్గొన్నారు..

## దేశ సైనికుల క్షేమం,ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు చేస్తున్న భాజపా నాయకులు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):అందరికీ నమస్కారం దేశ సరిహద్దుల్లో దేశ భద్రత కోసం దేశ ప్రజల కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా దేశ సరిహద్దుల్లో పోరాటం చేస్తున్న సైనికుల ఆరోగ్య, వారి క్షేమం కోసం దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు ఈ రోజు బీర్కూర్ మండల కేంద్రంలో శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది గత కొన్ని రోజుల క్రితం పాక్, భారత్ మధ్య జరిగిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన సైనికులు ను దేశ ప్రజలు ఎప్పటికీ మర్చి పోరు అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగేశ్ సాయి కిరణ్ మాట్లాడుతూ పాకిస్తాన్ చేసిన దాడులకు కి భారత్ సమర్థవంతంగా ఎదురు కొంటున్నది భారత్ కొట్టిన దెబ్బ కి పాకిస్తాన్ కోలుకోడానికి కొన్ని ఏళ్లు పడుతుంది అన్నారు అలాగే దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు మన దేశానికి ప్రధాని గా ఉండడం ఎంతో అదృష్టం అన్నారు ఈ రోజు ప్రపంచ దేశాలు మొత్తం భారత్ దేశం పైపు చూస్తున్నాయి దానికి కారణం నరేంద్ర మోడీ గారు అని అన్నారు పాక్ ఆక్రమిత కాశ్మీర్ %జూళీన% నీ స్వాధీనం చేసుకుంటున్నా%ళీ జూళీన% నీ భారత్ కి అప్పగించాలని నిన్న దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు చెప్పిన మాటలు రానున్న కాలంలో భారత దేశం అఖండ భారత్ ఏర్పాటుకు శుభ సూచిక అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేశ్ సాయి కిరణ్ మండల ఉపాధ్యక్షుడు చెపురీ హన్మాన్లు, బిజెపి సీనియర్ నాయకులు మేత్రి సాయిలు, బీర్ గోండ, సాయి బాబా, వడ్ల బస్వరాజు, పండారి, ఉప్పు శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ పల్లా శ్రీనివాసరావు యాదవ్ గారు గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు మీ భవిష్యత్తు మరింత శోభాయమానంగా, ఉన్నతంగా,

మీరు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి,సమున్నతంగా, సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూపుట్టినరోజు శుభాకాంక్షలుమీ సమ్మి అప్పలరాజు యాదవ్ భారతీయ యాదవ్ మహాసభ అధ్యక్షులు

## శ్రీశ్రీశ్రీ లలితా దేవి దేవాలయం 14వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి చిల్లర సంతల వర్తక సంక్షేమ సంఘం

కన్వీనర్ బుద్ధ కుమార్ ఆహ్వానం మేరకు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అమ్మవారి దేవాలయానికి విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం కుమారు నాగ జగదీష్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే ఎం జి అప్పారావు శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాంగ్రెస్ సత్యనారాయణ బుద్ధ సత్యనారాయణ పాలిమేర నాయుడు చదరం వెంకట్రావు బొడ్డేడ రాము కర్రి ఓం ఆదారి రామచంద్ర రావు దాడి నాగేశ్వరరావు కాంగ్రెస్ వెంకట సూరి కొణతాల నాయుడు ఆదారి త్రినాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో

: మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీష్ టీఎన్ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ ముగ్గురు కలిసి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సమక్షంలో కేక్ కటింగ్ చేసి రాష్ట్ర అధ్యక్షులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తాతయ్య బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో శాసనసభ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో మీరే సామాజిక వర్గానికి చెందిన పల్లా శ్రీనివాసరావు అత్యధిక మెజార్టీతో 95000 సాధించి రాష్ట్రములో ప్రథమ స్థానంలో ఉన్నారని, రాష్ట్ర పార్టీ కార్యాలయం లో నిరంతరం ప్రజాసేవలో ఉంటూ అటు కార్యకర్తలకు ఇటు ప్రజల సమస్యలపై పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా ఉన్నారని అన్నారు. బుద్ధ నాగ జగదీష్ మాట్లాడుతూ నవ్యాంధ్ర నిర్మాణ దార్శినికుడు తెలుగుదేశం అధినేత అమరావతి రూపశిల్పి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గ నిర్దేశంలో నవ యువకుడు భవిష్యత్తు రాష్ట్ర రథసారథి నారా లోకేష్ నేతృత్వంలో శ్రీనన్న ప్రజాసేవలో మరింత పురోగమించాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. టీఎన్ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం అంటే బీసీలను బీసీ నాయకులకు పార్టీ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అనడానికి నిదర్శనం రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు అని, అతను అన్ని వర్గాల వారికి పారదర్శకంగా ముందుకు వెళ్తున్నారని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు టిడిపి పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ పట్టణ శాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు కసింకోట మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళి పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు టి ఎన్ టి యు సి పార్లమెంట్ కార్యదర్శి బుద్ధ భువనేశ్వరరావు పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ టి ఎన్ టి యు సి ఆర్గనైజింగ్ కార్యదర్శి సాలాపు నాయుడు ఓమ్మి సత్యనారాయణ మొల్లి రమణ శ్రీకాకుళం గణపతి లోవరాజు విల్లూరి సత్తిబాబు దాడి త్రినాధ వి నరసింగరావు జామిరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేపగుంట పేస్టీ చేప్ రెస్టారెంట్ లో కల్తీ ఆహారం కలకలం..

ఆదివారం నాడు ఓ యువతి పేస్టీ చేప్ నందు ఓ ఫుడ్ ఆర్డర్ చేశారు. అది తిన్న మరుక్షణమే ఆమె అస్వస్థతకు గురైంది. హుటా హుటిన ఆసుపత్రిలో చికిత్స.. ఫుడ్ పాయిజన్ తో యువతి పరిస్థితి విషమం...ఫుడ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ లోపంతో... రెస్టారెంట్ల యాజమాన్యాలకు వత్తాసు...మంత్రితో తుల తూగుతున్న ఫుడ్ ఇన్స్పెక్టర్ ... బాధిత యువతి తల్లిదండ్రులతో దురుసుగా ప్రవర్తించిన రెస్టారెంట్ సిబ్బంది.. పెందుర్తి పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేసిన ఫుడ్ పాయిజన్ బాధిత తల్లి..

## ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి మాదిగ సామాజిక వర్గానికి కేటాయించి చరిత్ర సృష్టించిన కూటమి ప్రభుత్వం

చంద్రబాబుకు ...ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కృతజ్ఞతలు ఎస్సీ కమిషన్ చరిత్రలో చరిత్ర సృష్టించిన కూటమి ప్రభుత్వంకే ఎస్ జవహర్ కు అభినందనలు చైర్మన్ పదవి సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆకాంక్ష ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలుపూరు నాగ రాజు మాదిగఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి మాదిగ సామాజిక వర్గానికి కేటాయించడంపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉనుపూరుపాటి బ్రహ్మయ్య మాదిగ నేతృత్వం లోని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ , న్యాయవాది చిలుపూరు నాగ రాజు మాదిగ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. దశాబ్దాల ఎస్సీ కమిషన్ చరిత్రలో చైర్మన్ గా మాదిగ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి ప్రస్తుత కొవ్వూరు ఎమ్మెల్యే కే ఎస్ జవహర్ ను నియమించిన కూటమి ప్రభుత్వ చరిత్ర సృష్టించిందని కొనియాడారు. ఈ నేపథ్యంలో చిలుపూరు నాగ రాజు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి కొన్ని దశాబ్దాల నుండి కేవలం మాల సామాజిక వర్గానికి కేటాయించడం రాజకీయ పార్టీలకు ఆనవాయితీగా మారిందని ఎన్నిల్లో అధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి కమిషన్ చైర్మన్ పదవి ఇవ్వకపోవడం అన్యాయం అని ఈసారైనా సదరు పదవి మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని రాష్ట్రంలోని లక్షలాది మాదిగ సామాజిక వర్గం తరఫున కేవలం ఉనుపూరుపాటి బ్రహ్మయ్య నేతృత్వంలోని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ అభియోగాగా గళం వినిపించిన సందర్భాన్ని గుర్తు చేసారు. అనవాయితీ %ం% చరిత్రను తిరగ రాస్తూ నూతన చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించనున్న మాదిగ జాతి ఉద్దండుడు మాజీ మంత్రి %ం% ప్రస్తుత కొవ్వూరు ఎమ్మెల్యే కే ఎస్ జవహర్ కు ఎ హృదయపూర్వక శుభాకాంక్షలు %ం% అభినందనలు తెలియజేశారు. సమాజంలో అణగారిన ఎస్సీలకు జరుగుతున్న అన్యాయాలపై నిర్దిష్ట పర్యవేక్షణ నిర్వహించి వివక్షత చేపట్టి ఎస్సీల్లోని అన్ని సామాజిక వర్గాల / ఉపకులాల అంబేద్కర్ రాజ్యాంగ హక్కుల రక్షణకు సదరు పీఠంపై వారికి సామాజిక భద్రతను కల్పించే కొలంలో జవహర్ సమర్థవంతంగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తారని ఆకాంక్షిస్తూ వారు భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

శుభోదయం

సంపాదకీయం

# సముచిత నిర్ణయాలు

## (విశ్లేషణ)

స్వీయ లోటుపాట్లను సరిదిద్దుకోవటంలో న్యాయవ్యవస్థ సక్రమంగా వ్యవహరించటం లేదన్న విమర్శలు వస్తున్న నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం తీసుకున్న రెండు నిర్ణయాలు ఎన్నదగి నవి. ఇప్పటికే 21 మంది న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించగా, వాటిని సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. మొన్న మార్చి 4న ఢిల్లీలోని తన అధికార నివాసంలో భారీ యెత్తున కరెన్సీ నోట్ల కట్టలు బయటపడిన ఉదంతంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనకు చర్యలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూ, ప్రధాని నరేంద్ర మోదీకీ లేఖ రాయటం కీలక పరిణామం. ఆ ఉదంతంపై విచారణకు నియమించిన ముగ్గురు సభ్యుల కమిటీ ఇచ్చిన నివేదికనూ, జస్టిస్ వర్మ ఇచ్చిన ప్రత్యుత్తరాన్ని కూడా దానికి జతపరిచారు. అవినీతి మకిలి అంటిన న్యాయమూర్తుల్ని తొలగించటమనే ప్రక్రియ చాలా సుదీర్ఘమైనదీ,సంక్లిష్టమైనదీ. న్యాయమూర్తిపై ఆరోపణలొచ్చినప్పుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అంత ర్గత విచారణ కమిటీని నియమించటం, అది ఇచ్చే నివేదికపై నిందపడిన న్యాయమూర్తి అభిప్రా యాన్ని కోరటం, ఆ తర్వాత అవసరమనుకుంటే రాజీనామా లేదా స్వచ్ఛంద పదవీ విరమణ చేయమని అడగటం రివాజుగా వస్తోంది. అందుకు నిరాకరిస్తే పార్లమెంటులో అభిశంసన తీర్మానం ద్వారా తొలగించమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిఫార్సు చేస్తారు. ఈ తీర్మానం కోసం ఇచ్చే నోటీసుపై లోక్‌సభలో కనీసం 150 మంది ఎంపీలూ, రాజ్యసభలో కనీసం 50 మందిఎంపీలూ సంతకాలు పెట్టాల్సివుంటుంది. ఆ తీర్మానాన్ని అనుమతించాలో లేదో స్పీకర్ లేదా రాజ్య సభ ఛైర్మన్ నిర్ణయిస్తారు. రాజ్యాంగంలోని 124, 218 అధికరణలు దుర్వర్తన లేదా అసమర్థత ఆరోపణల ఆధారంగా న్యాయమూర్తుల తొలగింపునకు అవకాశాన్నిస్తున్నాయి. అయితే ఇన్ని దశా బ్దాల్లో ఈ ప్రక్రియ కింద పదవిని కోల్పోయిన న్యాయమూర్తి ఒక్కరూ లేరంటే ఆశ్చర్యం కలుగుతుంది. అలాగని ఫిర్యాదుల సంఖ్య తక్కువేం లేదు. 2017-2021 మధ్య సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికీ, వివిధ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకూ 1,631 ఫిర్యాదులు వచ్చాయని చెబుతున్నారు. అయితే అంతర్గత విచారణ ప్రక్రియ రహస్యమైనది కావటంవల్ల ఎంతమంది న్యాయమూర్తులపై విచారణ జరిగిందో, ఎందరిపై చర్యలు మొదలయ్యాయో తెలియదు. తొలిసారి 1993లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామస్వామిపై నిధుల దుర్వినియోగం విషయంలో వచ్చిన ఆరోపణల పర్యవసానంగా పార్లమెంటులో అభిశంసన ప్రక్రియ నడిచింది. అప్పట్లో ఆయనపై వచ్చిన 14 ఆరోపణల్లో పదకొండింటికి ఆధారాలున్నాయని తేల్చారు. తీరా పార్లమెంటులో అభిశంసన తీర్మానంపై జరిగిన వోటింగ్‌కు కాంగ్రెస్ గైర్హాజర్ కావటంతో అది వీగిపోయింది. 2009లో అప్పటి సిక్కిం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పీడీ దినకరన్‌పైనా ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న అభియోగం వచ్చింది. అభిశంసన ప్రక్రియ ప్రారంభం కాగానే ఆయన రాజీనామా చేయటంతో అది అర్థాంతరంగా ముగిసింది. మద్రాస్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె. వీరాస్వామిపై అవినీతి కేసులో సీబీఐ చార్జిషీటు నమోదు చేసింది. కానీ విచారణ ముందుకు సాగకుండా ఆయన అన్నివిధాలా ప్రయత్నించారు. చివరకు 2010లో ఆయన మరణించారు. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ విశ్వహిందూ పరిషత్ సభలో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. సుప్రీంకోర్టు కొలీజియం బహిరంగ క్షమాపణ చెప్పాలని, వివరణనివ్వాలని కోరింది కూడా. కానీ ఇంతవరకూ అదేం జరగలేదు. అదే హైకోర్టుకు చెందిన జస్టిస్ ఎస్ఎన్ శుక్లా అవినీతిపై అంతర్గత కమిటీకి ఆధారాలు లభ్యమయ్యా యన్నారు. కేసుల విచారణ పని అప్పగించటం మానే శారు. కానీ ఆయన రిటైరయ్యేవరకూ న్యాయ మూర్తిగా జీతభత్యాలు తీసుకుంటూనే వున్నారు. అందుకే అవినీతి ఆరోపణలున్న ప్రభుత్వోద్యో గులూ, రాజకీయ పక్షాల నేతల మాదిరి న్యాయమూ ర్తులపై విచారణ సాగటం లేదన్న విమర్శలుంటున్నాయి. జస్టిస్ వర్మ వ్యవహారశైలి మొదటినుంచీ అనుమానాలకు తావిచ్చేదిగావుంది. మార్చి 14-15 రాత్రి అగ్నిప్రమాదం జరిగినప్పుడు కొన్ని కరెన్సీ కట్టలు తగలబడినా, మిగిలినవి సురక్షతంగా వున్నాయని మొదటగా అక్కడికొచ్చిన అగ్ని మాపక సిబ్బంది, పోలీసులు చెప్పగా... అటుపై బాగున్న కట్టలు మాయమయ్యాయి. దీనిపై జస్టిస్ వర్మ వివరణ సంతృప్తికరంగా లేకపోవటంతో వ్యవహారం అభిశంసన వరకూ వెళ్లింది. ఇప్పటికే కేసుల విచారణనుంచి ఆయన్ను తప్పించారు. నిజానికి జస్టిస్ వర్మ ఉదంతం ప్రభావంతోనే న్యాయవ్యవస్థపై నింద పడకూడదన్న ఉద్దేశంతో జస్టిస్ సంజీవ్ ఖన్నా న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటన నిర్ణయం తీసుకున్నారు. మన దేశంలో న్యాయమూర్తులు ఆస్తులు ప్రకటిస్తున్నా ఎవరైనా సమాచార హక్కు చట్టంకింద కోరితే తప్ప వివరాలు బహిరంగపరిచే విధానం లేదు. బ్రిటన్, కెనడాల్లోనూ అంతే. అయితే అమెరికా, దక్షిణ కొరియా, అర్జెంటీనా, రష్యాల్లో చట్టప్రకారం న్యాయమూర్తుల ఆస్తుల వెల్లడి తప్పనిసరి. ఏదేమైనా జస్టిస్ సంజీవ్ ఖన్నా తాజా నిర్ణయం పారదర్శకత దిశగా ఒక కీలకమైన ముందడుగనే చెప్పాలి. అయితే నిందపడిన న్యాయమూర్తులను లోక్‌పాల్ చట్టం కింద విచారించవచ్చునా లేదా అన్నది ఇంకా తేలాల్సేవుంది. మొత్తానికి స్వీయప్రక్షాళనకు న్యాయవ్యవస్థ నడుం బిగించటంప్రశంసనీయమైన పరిణామం.

# పక్కా ఆధారాలతో బయటపడ్డ పాక్ బండారం..! ఉగ్రవాదిని మానవతా వాది అంటూ దొంగనాటకాలు!




పాకిస్తాన్ తన దేశంలో పెరుగుతున్న ఉగ్రవాదాన్ని దాచడానికి తన శాయశక్తులా ప్రయత్నిస్తోంది. కానీ, ఎంత దాచాలని ప్రయత్నిస్తున్నా.. ప్రపంచానికి దాని నిజ స్వరూపం తెలుస్తూనే ఉంది. పాకిస్థాన్ ప్రభుత్వం, పాకిస్థాన్ సైన్యం అమాయక మతాధికారిగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తున్న ఉగ్రవాది, ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా ప్రధాన నాయకుడు, సహాయక చర్యల ముసుగులో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నాడు. అతని పేరు హాఫీజ్ అబ్దుల్ రవూఫ్. గత కొన్ని రోజులుగా వైరల్ అవుతున్న ఓ ఫొటోలో ఉన్న వ్యక్తి ఉగ్రవాది కాదని, మత నాయకుడు అని పాకిస్తాన్ ఆర్మీ ప్రతినిధి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ వ్యక్తి కొంతమంది పాకిస్తాన్ సైనికులతో పాటు అంత్యక్రియల ఊరేగింపులో కనిపించాడు. ఆ వ్యక్తి తన ఐడి కార్డు కూడా చూపించి తాను ఒక సాధారణ రాజకీయ కార్యకర్తనని చెప్పాడు. అయితే పాకిస్తాన్ సైన్యం ఇచ్చిన ఆ వ్యక్తి సమాచారం.. అంటే పేరు, పుట్టిన తేదీ, జాతీయ గుర్తింపు సంఖ్య కూడా అమెరికాచే ప్రత్యేకంగా నియమించబడిన గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించబడిన వ్యక్తితో పూర్తిగా సరిపోలుతున్నట్లు తేలింది. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ లష్కరే తోయిబా, దాని ఫ్రంట్ సంస్థల కోసం విరాళాలు సేకరిస్తున్నాడు. పాకిస్తాన్ ఆర్మీ ప్రతినిధి చూపించిన ఐడి కార్డులో అతను "వెల్ఫేర్ వింగ్ ఇన్‌చార్జ్, పీఎంఎంఎల్" అని ఉంది, అంటే అతను తన కార్యకలాపాలను దాచడానికి ఒక రాజకీయ లేదా మతపరమైన సంస్థ పేరును ఉపయోగిస్తున్నాడు. పాకిస్తాన్ సైన్యం మత ప్రచారకుడిగా అభివర్ణించిన వ్యక్తి నిజానికి ఒక అంతర్జాతీయ ఉగ్రవాది. దీన్ని బట్టి పాకిస్తాన్ ఉద్దేశపూర్వకంగా ఉగ్రవాదులకు రక్షణ కల్పిస్తోందని, ప్రపంచాన్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తోందని స్పష్టమవుతోంది.


1999 నుండి లష్కర్ కోసం పనిచేస్తున్నాను..

యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. ఉగ్రవాది హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ ఫేస్ ఆఫ్ ది లష్కరే తోయిబాగా ఉన్నాడు. లష్కరే తోయిబా అగ్ర నాయకత్వ బృందంలో చేరిన హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ 1999 నుండి ఆ సంస్థ కోసం పనిచేస్తున్నాడు. రవూఫ్ లష్కరే ఫ్రంట్ సంస్థ ఫలాహ్-ఎ-ఇన్సానియత్ ఫౌండేషన్ అధిపతి, ఇది సహాయ చర్యల ముసుగులో ఉగ్రవాద కార్యకలాపాల కోసం నిధులు సేకరిస్తుంది. 2008 ముంబై దాడుల తర్వాత లష్కరేపై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరిగినప్పుడు, రవూఫ్ FIF పేరుతో పాకిస్తాన్‌లో నిధుల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాడు. 2009లో ఈ కార్యక్రమం నుండి భారీ మొత్తంలో నిధులు సేకరించినట్లు సమాచారం. లష్కరే తోయిబా, జమాత్-ఉద్-దవా అధిపతి హాఫీజ్ మొహమ్మద్ సయీద్ సూచనల మేరకు రవూఫ్ నేరుగా పనిచేస్తాడు. 2008లో రవూఫ్ లష్కర్ మానవతా సహాయ డైరెక్టర్‌గా నియమితులయ్యాడు. 2003లో పబ్లిక్ సర్వీస్ డైరెక్టర్‌గా ఉన్నాడు. ఆగస్టు 2008లో హాఫీజ్ సయీద్ ఆదేశం మేరకు,పాకిస్తాన్‌లోని బజౌర్ ప్రాంతంలో సహాయ, నిధుల సేకరణ కార్యకలాపాలను సమీక్షించడానికి రవూఫ్ ఒక బృందానికి నాయకత్వం వహించాడు. ఇది మాత్రమే కాదు, రవూఫ్ లష్కర్ ప్రతినిధిగా కూడా ఉన్నాడు. ఆయన సంస్థ తరపున మీడియాలో, వెబ్‌సైట్‌లలో, ప్రజా వేదికలలో మాట్లాడుతున్నాడు. FIF ద్వారా అతను లష్కర్ కు ప్రజల మద్దతు, నిధులను సేకరించడానికి హై-ప్రొఫైల్ మీడియా ఈవెంట్లను నిర్వహిస్తాడు. డిసెంబర్ 2008లో లష్కర్ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసిన ఇంటర్వ్యూలో రవూఫ్ లష్కర్, జమాత్-ఉద్-దవా సంక్షేమ కార్యకలాపాల గురించి బహిరంగంగా మాట్లాడాడు, దానిని తన సంస్థ అని పేర్కొన్నాడు.

ఇదారా-ఎ-ఖిద్మత్-ఎ-ఖల్క్‌కు నాయకత్వం వహించాడు

హాఫీజ్ రవూఫ్ లష్కర్ స్వచ్ఛంద విభాగం "ఇదారా-ఎ-ఖిద్మత్-ఎ-ఖల్క్" అంటే IKKకి కూడా నాయకత్వం వహించాడు. 2007లో అతను పెషావర్‌కు వెళ్లి, వరద బాధితుల సహాయ చర్యలను పర్యవేక్షించాడు. మే 2004లో జమాత్-ఉద్-దవా సంక్షేమ అధిపతిగా అతను ఒక వైద్య సంస్థ వార్షిక నివేదికను కూడా సమర్పించాడు. IKK, JUD లను 2006 ఏప్రిల్‌లో ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు సంస్థలుగా అమెరికా గుర్తించింది. హాఫీజ్ సయీద్‌ను మే 2008లో ప్రత్యేకంగా నియమించబడిన గ్లోబల్ టెర్రరిస్ట్ గా ప్రకటించారు. 2008 డిసెంబర్ లో జమాత్-ఉద్-దవాను UN 1267 ఆంక్షల జాబితాలో ఉంచారు. హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ పై వచ్చిన ఆరోపణలు, ఉగ్రవాద సంస్థలు సేవ పేరుతో ఎలా భయాన్ని వ్యాప్తి చేస్తాయో మరోసారి నిరూపిస్తున్నాయి.

# ఆపరేషన్ సింధూర్‌లో ఇప్పటి వరకు ఎంత మంది భారత సైనికులు అమరులయ్యారంటే..?



పాకిస్తాన్‌కు ఇంతవరకూ చూపించింది ట్రైలరే.. మళ్లీ తోక జాడిస్తే అసలు సినిమా ముందుముందు చూపిస్తామని త్రివిధ దళాలు స్పష్టం చేశాయి. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకే ఆపరేషన్ సింధూర్ చేపట్టామని త్రివిధ దళాలు స్పష్టం చేశాయి. భారత సైన్యం. ఉగ్ర స్థావరాలను గుర్తించి అంతం చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్‌లో.. 9 ఉగ్ర శిబిరాలు ధ్వంసమవడంతో పాటు వందమంది ఉగ్రవాదులు అంతమయ్యారని ప్రకటించారు. ఆపరేషన్ సింధూర్‌పై ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించిన త్రివిధ దళాల అధికారులు.. ఆపరేషన్‌పై కీలక వివరాలను వెల్లడించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 , పాకిస్థాన్‌లో 4 ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేసినట్లు వివరించారు. భారత్ దాడులు చేస్తుందన్న భయంతో పాక్‌లోని ఉగ్రశిబిరాలు ఖాళీ అవుతున్నాయన్నారు. సరిహద్దు అవతల ఉన్న ఉగ్ర శిబిరాలను కచ్చితమైన ఆధారాలతో గుర్తించి దాడులు చేసినట్టు చెప్పింది భారత సైన్యం. అందుకు సంబంధించిన మ్యాప్‌లు, ఫోటోలను విడుదల చేసింది. భారత్ దాడులతో వణికిపోయిన పాకిస్తాన్.. మనదేశంలో పౌరులే లక్ష్యంగా దాడులకు పాల్పడింది. అయితే శత్రుదేశం అందుకు తగిన మూల్యం చెల్లించుకుంది. మే 8, 9వ తేదీల్లో భారత్‌పై గగనతల దాడికి పాకిస్థాన్ విఫలయత్నం చేసింది. డ్రోన్లు, మానవరహిత విమానాలను భారత్‌పై ప్రయోగించింది. వాటన్నింటినీ భారత గగనతల రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది. పాక్ డ్రోన్ దాడులకు కౌంటర్‌గా పాక్ రాడార్ స్టేషన్లు, సైనిక స్థావరాలపై బలమైన దాడులు చేసింది భారత్. మూడు రోజులపాటు కొనసాగిన దాడుల్లో 35 నుంచి 40 మంది పాకిస్థాన్ సైనికులు చనిపోయినట్లు అంచనా వేస్తున్నామని సైనిక అధికారులు తెలిపారు. ఇక మే 7 నుండి పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సింధూర్‌లో భారతదేశానికి చెందిన 5 మంది సైనికులు అమరులయ్యారని భారత సాయుధ దళాలు తెలిపాయి. పాక్ పౌరులను లక్ష్యంగా చేసుకుని భారత్ ఎలాంటి దాడులు చేయలేదు. పాకిస్తాన్ మాత్రం భారత్ నగరాలే లక్ష్యంగా దాడులకు తెగబడింది. అయితే భారత వాయుసేన, క్షిపణి రక్షణ వ్యవస్థలతో పాకిస్తాన్‌కు స్పష్టమైన సందేశం ఇచ్చింది. భారత సైన్యం. దుస్సాహసానికి పాల్పడితే ఎలాంటి పర్యవసానాలు ఎదురవుతాయో ప్రత్యక్ష్యంగా తెలుసుకుంది. పాక్ ప్రతిపాదన మేరకే కాల్పుల విరమణకు అంగీకరించింది భారత్. ఆ దేశం మళ్లీ తోక జాడిస్తే సరైన సమాధానం చెప్పడానికి.. సైన్యం, వాయుసేనకు అనుబంధంగా అరేబియా సముద్రంలో నౌకాదళం సిద్ధంగా ఉంది.

# పిఓకె, ఉగ్రవాదులను భారత్‌కు అప్పగిస్తేనే చర్చలు.. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదుః ప్రధాని మోదీ



పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలను తగ్గించే ఒప్పందంపై జరిగిన చర్చ సందర్భంగా, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో మాట్లాడారు. పొరుగు దేశంతో చర్చించాల్సిన ఏకైక విషయం పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పిఓకె) తిరిగి రావడం మాత్రమే అని ప్రధాని మోదీ తేల్చి చెప్పారు. అలాగే పాకిస్తాన్ ఉగ్రవాదులను ఎలా ఎదుర్కోవాలనే అంశంపైనే మాత్రమే చర్చలు జరుగుతాయని ప్రధాని మోదీ స్పష్టంగా చెప్పారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఫోన్ చేశారు. భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలపై సుదీర్ఘంగా చర్చించారు. కాల్పుల విరమణ దిశగా పాకిస్థాన్‌ను ఒప్పించేందుకు తాము సిద్ధమని జేడీ వాన్స్ మోదీకి వివరించారు. దీనికి మోదీ ప్రతిస్పందనగా.. మరోసారి నిబంధనలు ఉల్లంఘించి పాక్ కాల్పులు జరిపితే.. తాము మౌనంగా ఉండబోమని.. ధీటుగా బదులిస్తామని జేడీ వాన్స్‌కు ప్రధాని మోదీ తేల్చి చెప్పారు. "కాశ్మీర్ విషయంలో మాకు చాలా స్పష్టమైన వైఖరి ఉంది, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ తిరిగి రావడం అనే ఒకే ఒక విషయం మిగిలి ఉంది. ఇంకేమీ మాట్లాడటం లేదు. అలాగే ఉగ్రవాదులను అప్పగించడం గురించి వారు మాట్లాడితే, మనం మాట్లాడుకోవచ్చు. నాకు వేరే ఏ అంశం ఉద్దేశం లేదు" అని ప్రధాని మోదీ, జేడీ వాన్స్‌తో చెప్పినట్లు సమాచారం. ఈ అంశంపై భారతదేశం ఎలాంటి మధ్యవర్తిత్వాన్ని కోరుకోవడం లేదని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

"మేము ఎవరూ మధ్యవర్తిత్వం వహించాలని కోరుకోవడం లేదు. మాకు ఎవరూ మధ్యవర్తిత్వం వహించాల్సిన అవసరం లేదు" అని ఆయన చెప్పినట్లు సమాచారం. రెండు దాయాది దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలను ప్రత్యక్షంగా ప్రస్తావిస్తూ, పాకిస్తాన్ దాడులు జరిగిన అదే రాత్రి, భారతదేశం పాకిస్తాన్ అంతటా 26 స్థావరాలపై దాడులు చేసి ప్రతీకారం తీర్చుకుంది. భారతదేశం తన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలనే దృఢ సంకల్పాన్ని ప్రదర్శించింది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, రెండు దేశాలు ఒకదానికొకటి సైనిక కదలికలను నిశితంగా పరిశీలిస్తున్న నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ ప్రకటన చేశారు. అంతర్జాతీయ సమాజానికి, పాకిస్తాన్‌కు ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన సందేశం ఇచ్చారు. భారతదేశం సరిహద్దు దాడులను సహించదని, అలాంటి ఏవైనా చర్యలను అధిక శక్తితో ఎదుర్కొంటామని ప్రదాని మోదీ వెల్లడించారు. ఈ పరిణామం, సరిహద్దు ఉగ్రవాదం, రెచ్చగొట్టే చర్యలను ఎదుర్కోవడంలో భారతదేశ విధానం మరింత చురుకైన, నిర్ణయాత్మక వ్యూహానికి మారిందని, దాని జాతీయ భద్రత విషయంలో రాజీకి అవకాశం లేదని సూచిస్తుంది. ఆపరేషన్ సిందూర్ ముగియలేదని ప్రధాని మోదీ మరోసారి స్పష్టం చేశారు. "మనం కొత్త సాధారణ స్థితిలో ఉన్నాం, ప్రపంచం దీనిని అంగీకరించాలి. పాకిస్తాన్ దీనిని అంగీకరించాలి, ఇది యథావిధిగా వ్యాపారం కాదు" అని మోదీ అన్నారు. పాకిస్తాన్ కాల్పులు జరిపితే, భారత్ మిస్సైల్స్‌తో దాడి చేస్తుందని భారత ప్రధానమంత్రి మోదీ గట్టి సందేశం ఇచ్చారు. మళ్లీ పాక్ కాల్పులకు తెగబడితే.. ధీటుగా స్పందించాలని భారత ఆర్మీని ప్రదాని మోదీ ఆదేశించారు. అటు నుంచి గోళీ మన దేశంలోకి వస్తే.. ఇటు నుంచి మిస్సైల్స్‌ను వదలండి అని ఆదేశించారు.

# అధికారులపై హోంమంత్రి అనిత సీరియస్..

## చర్యలు తప్పవని వార్నింగ్..




**అమరావతి,:** అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత.. విజయనగరం కలెక్టరేట్‌లో జరిగిన డీఆర్సీ సమావేశానికి హాజరైన ఆమె.. డీఆర్సీలో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఏదో కాకి లెక్కలతో కాగితాల దొంతులుగా ప్రెస్‌నోట్ మా కిచ్చి వెళ్లిపోతున్నారని ఫైర్ అయ్యారు.. కానీ, ఆ పేపర్లు తర్వాత చెత్త బుట్టలోకి వెళ్లిపోతున్నాయి.. అయిపోయిందని చేతులు దులుపుకుంటున్నారు.. కానీ, ఇక ఇలాంటి పద్ధతికి చెల్లు చీటు చెప్పండి ఇక నుంచి ముందే కలెక్టర్ వద్ద గత డీఆర్సీలో ఏం చేశామో చర్చించండి.. ఎంత వరకు పూర్తి చేశామో ముందే బ్రీఫ్ చేసి పెట్టుకోండి అని ఆదేశించారు.. విజయనగరం వెనుకబడిన జిల్లా అంటారు.. ఎవ్వరన్నారు వెనుకబడిన జిల్లా అని జిల్లాకి అన్ని వనరులు ఉన్నాయి.. వర్షపాతం అధికంగా ఉన్నాయి.. నీటి నిలువలు అధికంగా ఉన్నాయన్నారు హోంమంత్రి అనిత.. అధికారులు ఏం పని చేస్తున్నారో నాకు అర్థం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ డీఆర్సీలో ప్రజాప్రతినిధులు ఏ సమస్యలు లేవనెత్తినా.. ఆ తర్వాత అది ఎంత మేర పరిష్కరించగలిగామో చెప్పాలి.. లేనిపక్షంలో కచ్చితంగా చర్యలు తప్పవు అని వార్నింగ్ ఇచ్చారు.. ఆర్ అండ్ బీ అధికారుల తీరుపై మంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు.. గతంలో హెవీ లోడ్స్ తో వెళ్లిన వాహనాలు ఎన్ని ఉన్నాయో ఆర్ అండ్ బీ, ఆర్టీవో సమన్వయంతో గుర్తించాలని అడిగా కానీ, ఇంత వరకు ఎందుకు సమన్వయ సమావేశం పెట్టుకోలేదు? అని నిలదీశారు.. ఇలా అయితే సస్పెండ్ చేయాల్సి ఉంటుందని ఆర్ అండ్ బీ అధికారులపై మంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు..

# హైడ్రాతో సీఎం రేవంత్ రెడ్డి దారుణంగా వ్యవహరిస్తున్నారు..



**హైదరాబాద్, :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా మండిపడ్డారు. హైడ్రాతో ముఖ్యమంత్రి దారుణంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 1965లో అల్వాల్ లో 50 ఏళ్ల క్రితం ఏర్పడ్డ ఓ కాలనీ ఉంది.. ఈ కాలనీకి ఇంటింటికీ నోటీసులు ఇవ్వడమే కాకుండా.. చివరికి గుడులకు కూడా నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోంది అని గుర్తు చేశారు. బాలాజీ నగర్, అరుందతి నగర్ లో ఇలా ఉంది పరిస్థితి.. ఇక, ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. నేను ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నాడు.. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే.. అడ్డమొచ్చిన వాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా రేవంత్ రెడ్డి స్టేట్ మెంట్ ఇస్తున్నాడని ఎంపీ ఈటల అన్నారు. అయితే, ఇంటెలిజన్స్ వ్యవస్థ అయినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తుంటరు కదా.. అయినా సీఎం రేవంత్ ఎందుకు వినడం లేదని బీజేపీ ఎంపీ ఈటల ప్రశ్నించారు. ఎవరు చెప్పినా వినని వారిని నాయకుడు అనరు.. సైకో అంటారని విమర్శించారు. ఇక, ప్రజలు కంటి మీద కునుకు లేకుండా బాధపడుతూ.. ఆత్మహత్య చేసుకుంటుంటే.. నవ్వే వాళ్లను సైకో అంటారు.. కోర్టుల్లో అడ్వకేట్లు వాదిస్తరు.. అంతిమ న్యాయనిర్ణేత జడ్జిది ఉంటది.. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది.. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది.. కానీ, అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటారు అని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.

# రెండేళ్లలో పరిగి ప్రజలకు కొత్త హాస్పిటల్ అందుబాటులోకి



**హైదరాబాద్, :**వికారాబాద్ జిల్లా పరిగిలో హాస్పిటల్ భవనం నిర్మాణానికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పరిగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను వంద బెడ్ల ఏరియా హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌కు సుమారు రూ.26 కోట్ల వ్యయం వెచ్చించి, రెండు సంవత్సరాల్లో కొత్త హాస్పిటల్‌ను ప్రజల సేవ కోసం అందుబాటులోకి తెచ్చే దిశగా వారు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. హాస్పిటల్‌లో అన్ని రకాల స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ప్రత్యేకంగా, కిడ్నీ పేషెంట్ల కోసం డయాలసిస్ సెంటర్‌లో బెడ్లు, మిషన్ల సంఖ్య పెంచే ప్రక్రియను ప్రారంభించామన్నారు. హాస్పిటల్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా, రోడ్డు ప్రమాదాలు , ఇతర ఎమర్జెన్సీల్లో ప్రజల ప్రాణాలు కాపాడే సదుపాయాలు అందజేస్తామని చెప్పారు. అంబులెన్స్ సేవలను మరింత మెరుగుపరచేందుకు, కొత్త అంబులెన్స్‌లు తీసుకురావడంపై దృష్టి పెట్టిన మంత్రి, ముఖ్యంగా ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైమ్‌ను పది నిమిషాలకు తగ్గించే లక్ష్యంతో పని చేస్తున్నట్లు చెప్పారు. ఇటీవలే 213 కొత్త అంబులెన్స్‌ను గౌరవ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, భవిష్యత్తులో మరిన్ని అంబులెన్సు అందుబాటులోకి తీసుకొచ్చే వాగ్దానం చేశారు. పరిగిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేసే దిశగా పరిశీలన చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గతేడాది 16 కొత్త నర్సింగ్ కాలేజీలను ప్రారంభించడం, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో నర్సింగ్ విద్యను అందించడం, యువతకు దేశం , విదేశాలలో ఉద్యోగ అవకాశాలు అందించేందుకు ప్రోత్సహించడం జరుగుతోందని చెప్పారు. 6956 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసినట్లు, మరో 2300 పోస్టుల భర్తీ ప్రక్రియ కూడా త్వరలో పూర్తి కానున్నట్లు వెల్లడించారు. హెల్త్ క్యాంపెయిన్లు నిర్వహించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఎన్‌సీడీ (నాన్-కమ్యూనికబుల్ డిసీజెస్) క్లినిక్స్ ఏర్పాటు చేయడం, అలాగే 4 రీజనల్ కేన్సర్ సెంటర్ల ఏర్పాటు పై కూడా దృష్టి పెట్టామని చెప్పారు. ప్రజలు తమ ఆహార అలవాట్లను సరిదిద్దుకుని, వ్యాయామం చేయడం ద్వారా వ్యాధుల నుండి రక్షించుకోవాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్ల రూపురేఖలను మార్చి, వాటిని ఆకర్షణీయంగా , పేషెంట్లకు సౌకర్యవంతమైన వాటిగా మారుస్తామని, ఈ కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించబడతాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందరె రెడ్డి పాల్గొన్నారు.

# భారత రక్షణ శాఖకు విరాళం అందించిన ఇళయరాజా..

ఏప్రిల్ 22, 2025న కాశ్మీర్‌లో జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడి తర్వాత.. భారత్ పాక్ మధ్య పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఆపరేషన్ సిందూర్ పేరిట పాక్ గుండెల్లో గుబులు పుట్టిస్తుంది భారత్. ఇప్పటికే వందల సంఖ్యలో ఉగ్రవాదులను మట్టుబెట్టింది భారత్. అయినప్పటికి భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో దేశం మొత్తం హై అలర్ట్ ప్రకటించింది. అయితే, తర్వాత కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో ఇరు దేశాల సరిహద్దుల్లో శాంతి నెలకొంది. అయితే ఈ విషయం పై ఇప్పటికే నటినటులు సెలబ్రెటీలు అంతా కూడా రియాక్ట్ అవుతూ భారత రక్షణ శాఖకు తోచినంత సహాయం చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రముఖ సంగీత దర్శకుడు, రాజ్యసభ సభ్యుడు ఇళయరాజా భారత రక్షణ శాఖకు తన ఒకరోజు పారితోషికాన్ని విరాళంగా ప్రకటించారు. ఈ విషయాన్ని ఇళయరాజా తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. 'పహల్గామ్‌లో మన దేశ పర్యాటకులపై ఉగ్రమూక దాడి చేసింది. దీనికి మన దేశ సైనికులు తప్పక ప్రతీకారం తీర్చుకోవాలి. వారి ధైర్య సాహసాలు అభినందనీయం. మన సైనికులు ఆత్మస్థైర్యంతో వారిని మట్టు పెడతారనే నమ్మకం నాకు ఉంది. దేశ పౌరుడిగా, ఎంపీగా నా ఒకరోజు పారితోషికాన్ని దేశ రక్షణ శాఖకు విరాళంగా ప్రకటిస్తున్నాను' అని ఆయన పేర్కొన్నారు.

# సుందర సౌరాష్ట్ర..సమైక్య యాత్ర



వడోదరలో పూల గడియారం... అహ్మదాబాద్‌లో సబర్మతి ఆశ్రమం. గాంధీనగర్‌లో అక్షరధామ్... పోర్‌బందర్‌లో కీర్తిమందిర్. ద్వారకలో కృష్ణుడి జగత్‌మందిర్...

కేలాడియాలో స్టాచ్యూ ఆఫ్ యూనిటీ.

జామ్‌నగర్ లఖోటా కోట... సోమనాథ్ జ్యోతిర్లింగ దర్శనం.

1 రోజు

సికింద్రాబాద్- పోర్‌బందర్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం మూడు గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరుతుంది. ఇది ఎనిమిది రోజుల టూర్. ఇందులో వడోదర, అహ్మదాబాద్, ద్వారక, సోమనాథ్, పోర్‌బందర్ కవర్ అవుతాయి.

2వ రోజు

ఉదయం పదకొండు గంటలకు రైలు వడోదర స్టేషన్‌కు చేరుతుంది. రైలు దిగి హోటల్ గదిలో చెక్ ఇన్ అవాలి. మధ్యాహ్నం స్టాచ్యూ ఆఫ్ యూనిటీ విగ్రహాన్ని చూడడానికి తీసుకెళ్తారు (ఎంట్రీ టికెట్ ప్యాకేజ్‌లో వర్తించదు, పర్యాటకులు కొనుక్కోవాలి). రాత్రికి వడోదర హోటల్ గదిలో బస. రాజ్యాలన్నింటికీ ఒకటే జెండా: స్టాచ్యూ ఆఫ్ యూనిటీ... స్వాతంత్ర్యసమరయోధుడు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ విగ్రహం. దీని ఎత్తు 597 అడుగులు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం. గుజరాత్ రాష్ట్రం, కెవాడియా ప్రదేశంలో ఉంది. నర్మదానది మీద నిలబడి సర్దార్ సరోవర్ డ్యామ్‌ను చూస్తున్నట్లు ఉంటుంది. వడోదరకు వందకిలోమీటర్ల దూరం. దేశంలోని రాజ్యాల మధ్య ఐక్యత కోసం, జమీందారాలన్నింటినీ భారత్ రిపబ్లిక్‌లో విలీనం చేసి ఒక పతాకం కిందకు తీసుకురావడానికి పటేల్ చేసిన కృషిని గౌరవిస్తూ ఆయన విగ్రహానికి స్టాచ్యూ ఆఫ్ యూనిటీ అనే పేరు పెట్టారు.

3వరోజు

ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తర్వాత వడోదరలో హోటల్ గది చెక్ అవుట్ చేసి బయలుదేరాలి. నగరంలో లక్ష్మీవిలాస్ ?్యాలెస్ తదితరాలను చూసిన తర్వాత అహ్మదాబాద్‌కు ప్రయాణం. అహ్మదాబాద్‌లో సబర్మతి ఆశ్రమం, అక్షరధామ్ టెంపుల్ చూసిన తర్వాత హోటల్ చెక్ ఇన్. రాత్రి బస. ప్యాలెస్‌లో స్టెప్‌వెల్: వడోదర... చారిత్రక ప్రాధాన్యత ఉన్న నగరం. ఈ నగరం విశ్వమిత్రి నది తీరాన ఉంది. నగరంలో మహారాజా షాయాజీరావు యూనివర్శిటీ... సిటీ హాల్... ఇలా ప్రముఖమైన కట్టడాలన్నీ రాజా పేరుతోనే ఉంటాయి. ప్యాలెస్‌ల ఆర్కిటెక్చర్ అద్భుతంగా ఉంటుంది. గైక్వాడ్ రాజకుటుంబం నివసించిన మహారాజా ప్యాలెస్‌లో సర్కార్‌వాడా, లక్ష్మీవిలాస్ ప్యాలెస్, ప్రతాప్ ప్యాలెస్, మోతీబాగ్ ప్యాలెస్, మోతీబాగ్ స్టేడియం, మహారాజా ఫతే సింగ్ మ్యూజియం, జూ, నవలాక్షి స్టెప్ వెల్ ఉన్నాయి. ఇది తొమ్మిది మిలియన్ల గ్యాలన్ల నీటిని స్టోర్ చేయగలిగిన బావి. ఇక లక్ష్మీ ప్యాలెస్ అయితే ఇటాలియన్ మార్బుల్ ఫ్లోరింగ్, గోడలకు మొజాయిక్ డెకరేషన్, టెర్రకోట శిల్పాలు... ఇలా ప్రతిదీ ఒక కళాఖండమే. ఫతే సింగ్ మ్యూజియం కూడా ఇదే ప్రాంగణంలో ఉంది. ఇందులో గ్రీకు, రోమన్, యూరప్ శిల్పాలు, ఫ్రెంచ్ ఫర్నిచర్ ఉంది. రాజారవివర్మ చిత్రలేఖనాలు కూడా ఉన్నాయి. షాయాజీ రావు గైక్వాడ్ ఆధునిక వాది. నగరాన్ని శాస్త్రసాంకేతికంగా వృద్ధి చేశాడు. అంబేద్కర్ విదేశీ విద్యకు ఆర్థిక సహాయం అందించాడు.

4వరోజు

ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తర్వాత హోటల్ గది చెక్ అవుట్ చేసి ద్వారక వైపు సాగి?వాలి. దారిలో జామ్ నగర్‌లోని లఖోటా ప్యాలెస్, మ్యూజియం విజిట్. సాయంత్రానికి ద్వారక చేరి హోటల్ చెక్ ఇన్, రాత్రి బస. సరస్సులో కోట: కోటల చుట్టూ కందకాలుంటాయి. కానీ ఇక్కడ నీటి మధ్యలో దీవి మీద కోట ఉంటుంది. లఖోటా సరస్సు మధ్యలో ఉన్న కోట కావడంతో దీనిని లఖోటా కోట అనే పిలుస్తారు. జామ్‌నగర్ పాలకులు ఉపయోగించిన వస్తువులతోపాటు నాటి కళాకృతులతో కోటలోపల మ్యూజియం ఉంది.

ఐదవ రోజు

ఉదయం ద్వారకాధీశుని దర్శనం, బేట్ ద్వారక, నాగేశ్వర్ టెంపుల్ దర్శనం. ఆ తర్వాత ద్వారకకు తిరుగు ప్రయాణం. రాత్రి బస ద్వారకలోనే. బీసీ కాలపు జగత్‌మందిర్: కృష్ణుడు పూజలందుకునే ఈ ఆలయాన్ని ద్వారకాధీశ్ మందిర్ అంటారు. ఐదంతస్థుల ఆలయం మనకు విచిత్రంగా అనిపిస్తుంది. క్రీ.పూ రెండు వందల ఏళ్ల నాటిదని ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించింది. మనకు ఇప్పుడు కనిపిస్తున్నది క్రీ.శ 15-16 శతాబ్దాల నాటి పునర్నిర్మాణం. ఆలయాలు పశ్చిమముఖంగా ఉండడం కూడా అరుదైన విషయం. ఆలయంఅరేబియా సముద్రాన్ని చూస్తున్నట్లుగా ఉంటుంది. తెలుగు రాష్ట్రం చిత్తూరు జిల్లా, నాగులాపురంలోని వేదనారాయణస్వామి ఆలయంలో విష్ణుమూర్తి పశ్చిమముఖంగా ఉంటాడు.

6వరోజు

ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తర్వాత హోటల్ గది చెక్ అవుట్ చేసి సోమనాథ్ వైపు సాగిపోవాలి. దారిలో పోర్‌బందర్‌లోని కీర్తిమందిర్, సుధామ టెంపుల్ విజిట్. సోమనాథ్ చేరిన తర్వాత సోమనాథ జ్యోతిర్లింగ దర్శనంతోపాటు ఆలయం చుట్టు పక్కల ఉన్నవాటిని తిరిగి చూడడం, సాయంత్రం తర్వాత పోర్‌బందర్‌కు ప్రయాణం. రాత్రికి పోర్ బందర్ రైల్వే స్టేషన్‌కి చేరడంతో యాత్ర పూర్తవుతుంది.

145 ఏళ్లుగా ఆగని గడియారం:

ఫ్లోరల్ క్లాక్... వడోదర సిటీసెంటర్‌లోని షాయాజీ బాగ్‌లో ఉంది. క్రీ.శ 1879లో మూడవ మహారాజా షాయాజీరావు నిర్మించాడు. 13 ఎకరాల ఉద్యానవనంలో బరోడా మ్యూజియం అండ్ పిక్చర్ గ్యాలరీ, ఒక జూ, సర్దార్‌పటేల్ ప్లానిటోరియం... గార్డెన్ మొత్తం చూడడానికి టాయ్‌ట్రైన్ ఉన్నాయి. ప్లానిటోరియం పక్కనే ఆస్ట్రానమీ పార్క్ ఉంది. పురాతన కాలంలో వాడిన ఆస్ట్రనామికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ కూడా ఉన్నాయి. బరోడా మ్యూజియంలో పిక్చర్ గ్యాలరీలో మినియేచర్ కళాఖండాల నిలయం. హజీరా మఖ్బారా, న్యాయమందిర్, దభోయి ఫోర్ట్, మకాయ్ కోట, జమామసీదు, కీర్తి మందిర్, అరబిందో సొసైటీ చూడవచ్చు. స్థానికులు గుజరాతీతోపాటు సింధీ భాష కూడా మాట్లాడతారు. అహ్మదాబాద్: అహ్మదాబాద్ గురించి మాట్లాడాలంటే సబర్మతి నది గురించి మాట్లాడాలి. నదికి రెండువైపులా విస్తరించిన నగరం ఇది. ఒక వైపు వాళ్లు మరో వైపుకు రావడానికి నగరంలో ఈ నది మీద పదకొండు వంతెనలున్నాయి. ఎల్లిస్, గాంధీ, నెహ్రూ, సుభాష్, వాదాజ్ దూధేశ్వర్, సర్దార్, చంద్రభాగా, అంబేద్కర్, లాల్ బహదూర్ శాస్త్రి, ఫెర్నాండెజ్, దండి బ్రిడ్జిలు. బ్రిటిష్ పాలకుల తోపాటు జాతీయనాయకులను గౌరవిస్తూ నామకరణం చేయడం గొప్పగా అనిపిస్తుంది. మీరు నగరంలో ఏ వంతెన మీద ప్రయాణించారో సరదాగా గమనించండి. సబర్మతి రివర్ ఫ్రంట్ సూర్యోదయాలు, సాయంత్రాలను ఆస్వాదించడానికి మంచి ప్రదేశం. ఇక మనకు చిన్నప్పటి నుంచి చిరపరిచితమైన సబర్మతి ఆశ్రమం గాంధీజీ నివసించిన ప్రదేశం. ఇక్కడ జాతీయోద్యమ చర్చలు జరిగేవి. గాంధీజీ దండి సత్యాగ్రహాన్ని ఇక్కడి నుంచే ప్రారంభించారు. ఇప్పుడు ఆశ్రమంలో గాంధీజీ ఉపయోగించిన వస్తువులను చూడవచ్చు. నగరంలో సయ్యద్ సిద్ధిఖీ జాలీలో రాతిలో సునిశితంగా చెక్కిన డిజైన్‌ని తప్పకుండా చూడాలి. జైన్ మందిరం, కాలికో మ్యూజియం, సర్దార్ పటేల్ మ్యూజియం కూడా చూడాల్సిన ప్రదేశాలు.

ప్రశాంత ధామం: అక్షరధామ్ టెంపుల్ గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో ఉంది. అహ్మదాబాద్‌కు 40 కిమీల దూరం. నగరంలో రాజధాని హడావుడి, ట్రాఫిక్ జామ్‌లు ఉండవు. అసెంబ్లీ, సెక్రటేరియట్, ప్రభుత్వ ఆఫీసులు, వాటి అనుబంధ భవనాలు తప్ప ఇతర వర్తక వాణిజ్యాలు ఉండవు. నగరం ప్రశాంతంగా ఉంటుంది.

గాంధీజీ ఇక్కడే పుట్టాడు:

పోర్‌బందర్.... గాంధీజీ పుట్టిన నేల. ఇక్కడ గాంధీజీ పుట్టిన ఇల్లు బాపూ మహల్ ఉంది. దాని పక్కనే స్మారక మందిరం కీర్తిమందిర్, బాపూ మహల్ వెనుకగా కస్తూర్బా గాంధీ ఇల్లు ఉన్నాయి. గాంధీజీ ఇంటిలో అటకల నిర్మాణాన్ని గమనించాలి. పోర్‌బందర్‌లో శ్రీకృష్ణుని స్నేహితుడు సుధాముడికి మందిరం, వాళ్ల గురువు సాందీపుడి మందిరం ఉన్నాయి. సుధాముడి మందిరం విశాలంగా ఉంటుంది. ఇక్కడ భక్తులకు ప్రసాదంగా అటుకుల ?్యాకెట్ ఇస్తారు. ఈ ఐటెనరీ ప్రకారం సోమనాథ్ నుంచి తిరుగు ప్రయాణంలో పోర్‌బందర్‌కు చేరే ప్రయాణం అరేబియా తీరం వెంబడే సాగుతుంది. కాబట్టి జర్నీలో సూర్యాస్తమయాన్ని ఆస్వాదించవచ్చు. సోమనాథ జ్యోతిర్లింగం: సోమనాథ్ జ్యోతిర్లింగ దర్శనం ఓ గొప్ప ఆధ్యాత్మిక అనుబూతి. సోమనాథుడిని దర్శనం తర్వాత ఆలయం ఆవరణలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాల నమూనాలను చూడవచ్చు. ఆలయం బేస్ మెంట్ ఎత్తుగా ఉంటుంది. ఆలయం వెనుక సముద్రపు అలలు ఆలయాన్ని అలవోకగా తాకుతూ ఉంటాయి. ఆయలం ఎదురుగా ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం స్టాచ్యూ ఆఫ్ యూనిటీ విగ్రహం నమూనాలోనే ఉంటుంది. నర్మద తీరాన పెద్ద విగ్రహస్థాపనకు ముందు నుంచే సోమనాథ్ ఆలయ ప్రాంగణంలో ఈ విగ్రహం ఉంది.

7వ రోజు

00.50 నిమిషాలకు (అర్ధరాత్రి 12.50 నిమిషాలు) ట్రైన్ నంబరు 20968 పోర్ బందర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ?ోర్‌బందర్ స్టేషన్ నుంచి బయలుదేరుతుంది.

8వ రోజు...

ట్రైన్ ఉదయం 8.20 నిమిషాలకు సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుతుంది. బుధవారం మొదలైన పర్యటన బుధవారంతో పూర్తవుతుంది. ఈ ట్రైన్ అదే రోజు మధ్యాహ్నం మూడు గంటలకు ఇదే రైలు తిరిగి సికింద్రాబాద్ నుంచి పోర్‌బందర్‌కు బయలుదేరుతుంది. ఇది వీక్లీ ట్రైన్.

ప్యాకేజ్ ధరల వివరాలు..

సుందర సౌరాష్ట్ర (ఎస్‌హెచ్‌ఆర్066) టూర్‌లో భాగంగా... ట్రైన్ నంబర్ 20967 సికింద్రాబాద్- పోర్‌బందర్ ఎక్స్‌ప్రెస్ ప్రతి బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరుతుంది. కంఫర్ట్ కేటగిరీ అంటే థర్డ్ ఏసీలో ప్రయాణం. ఇందులో ట్విన్ షేరింగ్‌లో ఒక్కొక్కరికి 30 వేలు, ట్రిపుల్ షేరింగ్‌లో ఒక్కొక్కరికి 29 వేలవుతాయి. స్టాండర్డ్ కేటగిరీలో ట్విన్ షేరింగ్‌కి దాదాపు 27 వేలు, ట్రిపుల్ షేరింగ్‌కి దాదాపు 26 వేలవుతుంది. ఇందులో సింగిల్ ఆక్యుపెన్సీకి అవకాశం లేదు. ?్యాకేజ్‌లో నాలుగు బ్రేక్‌ఫాస్ట్‌లు, నాలుగు రాత్రి భోజనాలు ఇస్తారు.

# మహాద్భుతం.. బుద్ధవనం



నల్లగొండ: రెండు వేల సంవత్సరాల క్రితం ఆచార్య నాగార్జునుడు స్థాపించిన విజయపురి విశ్వవిద్యాలయం, ఇక్కడ విలసిల్లిన బౌద్ధమత ప్రాచుర్యం ఆధారంగా కృష్ణా తీరంలో (నాగార్జునసాగర్ తీరంలో) బుద్ధిస్టు హెరిటేజ్ థీం పార్కును బుద్ధవనం ప్రాజెక్టుగా మహాద్భుతంగా తీర్చిదిద్దారు. అభినవ బుద్ధుడు ఆచార్య నాగార్జునుడు నడయాడిన నేల ఇది. ఆ చరిత్ర ఆధారంగానే సాగర్ తీరంలో 274 ఎకరాల్లో బుద్ధవనం (శ్రీపర్వతారామం), 30 ఎకరాల్లో విపశ్యన కేంద్రం నిర్మించారు. అష్టాంగ విభాగాలుగా దీని నిర్మాణం చేశారు. ఆసియా ఖండంలోనే సిమెంట్‌తో నిర్మించిన అతిపెద్ద మహాస్థూపం బుద్ధవనం. ఈ నెల 12వ తేదీన బుద్ధపూర్ణిమ సందర్భంగా ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొంటున్న సుందరీమణులు ఈ చారిత్రక ప్రదేశాన్ని సందర్శించనున్నారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులో బయలు దేరి వెల్లంకిలో కొంతసేపు సేద దీరి, నాగార్జునసాగర్‌కు చేరుకుంటారు. విజయవిహార్ అతిథిగృహంలో వారికి స్వాగత ఏర్పాట్లు చేశారు. విజయవిహార్ ముందు ఏర్పాటు చేసిన ఫొటో సెషన్‌లో పాల్గొంటారు. అనంతరం విజయవిహార్ వెనుకభాగంలో, సాగర్ తీరాన పచ్చికబయళ్లలో వారు ప్రత్యేకంగా ఫొటోలు దిగుతారు. ఆ తరువాత బుద్ధవనం చేరుకుంటారు. బుద్ధుని పాదుకల వద్ద 25 మంది బౌద్ధ సన్యాసులు నిర్వహించే బౌలికుప్ప మహాబోధి పూజల్లో పాల్గొంటారు. అక్కడినుంచి మహాస్థూపం వద్దకు చేరుకొని, వెనుక భాగాన ఉన్న మెట్ల ద్వారా పైకి ఎక్కుతారు. దానికి వంద అడుగుల దూరంలో ఏర్పాటు చేసిన గిరిజన సంప్రదాయ నృత్యాన్ని తిలకిస్తారు. అనంతరం మహాస్థూపం అంతర్భాగంలో అష్టబుద్ధుల వద్దకు చేరుకొని అక్కడ కొవ్వొత్తులు వెలిగించి పూజలు చేస్తారు. ఈ సందర్భంగా బౌద్ధమత గురువు నిర్వహించే 5 నిమిషాల ప్రార్థనలో పాల్గొంటారు. అనంతరం రెండు నిమిషాల పాటు ధ్యానం చేస్తారు. అక్కడి నుంచి మహాస్థూపం చుట్టూ ఉన్న 2,500 విగ్రహాల గురించి పర్యాటక శాఖ ప్రతినిధి శివనాగిరెడ్డి వివరిస్తారు. అనంతరం జాతకవనంలోకి వెళతారు. అక్కడ వారికి బుద్ధవనం, తెలంగాణలో బౌద్ధ చరిత్ర ప్రాధాన్యత గురించి పర్యాటక శాఖ ప్రతినిధి వివరిస్తారు. బుద్ధుని పుట్టుక నుంచి నిర్యాణం వరకు ప్రత్యేక డ్రామాను ప్రదర్శిస్తారు.

## బుద్ధుని జీవిత విశేషాలు

తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 2003లో దీనిని ప్రారంభించింది. సిద్ధార్థ గౌతముని జీవితంలోని ప్రధాన ఘట్టాలను వర్ణించే అనేక నేపథ్య విభాగాలతో కూడినదే బుద్ధవనం. ఆయన పూర్వ జన్మ కథలను చిత్రీకరించిన జాతక పార్క్, సూక్ష్మ స్థూపాలతో కూడిన స్థూపపార్క్, మహాస్థూపం, బౌద్ధ హెరిటేజ్ మ్యూజియం, మహాస్థూపం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆచార్య నాగార్జున విగ్రహం, 27 అడుగుల బుద్ధ విగ్రహం ఇందులో ఏర్పాటు చేశారు. ధమ్మ గంటను శ్రీలంక ప్రభుత్వం విరాళంగా ఇచ్చింది. దేశంలోనే ఇది మొదటిది.

## ప్రవేశ వేదిక

ప్రవేశ వేదిక అష్టమంగళ (ఎనిమిది శుభ) చిహ్నాలు, ఐకానిక్ రూపంలో బుద్ధుడు, జంతువులు, పక్షులు, బోధి వృక్షం, మిథునాలు (రసిక జంటలు), బుద్ధపాదాలు వంటివి ఇక్కడ ఉంటాయి. ప్రధాన ఇతివృత్తాలు, సిద్ధార్థుని కిరీటం (జుట్టు) మోస్తున్న అగ్ని స్తంభం, నాగముచిలింద, పవిత్ర అవశేషాల ఆరాధన, మధ్యలో అశోక ధర్మ చక్రం స్తంభంతో శక్తివంతమైన విల్లును మోస్తున్న సిద్ధార్థుడు వంటి శిల్పాలు ఉంటాయి.

## బుద్ధ చరిత్రవనం

సిద్ధార్థ గౌతమ జీవితంలో ఐదు ప్రధాన సంఘటనలు ఉన్నాయి. అవి జననం, నాలుగు సమావేశాలు, మహా నిష్క్రమణ, జ్ఞానోదయం. బుద్ధుని మొదటి ఉపన్యాసం, మహాపరినిర్వాణం వంటి అంశాలపై చిత్రాలను కాంస్యంతో చేశారు. పల్నాడు సున్నపు రాయిలో చెక్కబడిన బుద్ధపాద స్లాబ్ అష్టమంగళ (ఎనిమిది శుభ) చిహ్నాలు ఉద్యానవన ప్రవేశ ద్వారం వద్ద ప్రధాన ఆకర్షణలుగా ఉంటాయి.

## జాతక వనం (బోధిసత్వ పార్క్)

బోధిసత్వుడు బుద్ధుడిగా మారటానికి ముందు పది పరిపూర్ణతలను ఆచరిస్తూ జీవితాన్ని గడుపుతాడు. వాటినే దశపారమిత అంటారు. అవి దాన (ఉదారత), శీల (ధర్మం), శాంతి (సహనం), వీర్య (ధైర్యం), ధ్యాన (ఏకాగ్రత), ప్రజ్ఞ (జ్ఞానం), త్యాగ (త్యజించడం), సత్య (సత్యం), కరుణ (ప్రేమపూర్వక దయ), సమత (సమానత్వం). 547 జాతక కథలలో 40 జాతక కథలు అమరావతి, ఫణిగిరి, నాగార్జునకొండ, గోలి, జగ్గయ్యపేట, చందవరం బౌద్ధ క్షేత్రాలలోని అసలు శిల్పకళా ఫలకాల ఆధారంగా పల్నాడు లైమ్ స్టోన్‌లో చిత్రీకరించారు.

## ధ్యానవనం (మెడిటేషన్ పార్క్)

27 అడుగుల అవుకాన బుద్ధను ధ్యానవనంలో ఏర్పా టు చేశారు. దీనిని శ్రీలంక ప్రభుత్వం అందజేసింది.

## స్తూపవనం (మినియేచర్ స్తూప పార్క్)

కర్లా, అజంతా (మహారాష్ట్ర), సాంచి (మధ్యప్రదేశ్), సారనాథ్ (ఉత్తరప్రదేశ్), మంకియాలా, (పంజాబ్- పాకిస్తాన్), అనురాధపుర, శ్రీలంక, కహు-జో-దారో, మిర్పూర్ ఖాస్, పాకిస్తాన్, బౌధానాత్, మహాస్త్రాస్తాన్, నేపాల్‌లోని స్థూపాల ప్రతిరూపాలు ఇక్కడ ఏర్పాటు చేశారు. థాయ్‌లాండ్, పార్డో కాలింగ్ చోర్టెన్ టిబెట్, శ్వేసాండావ్-మయన్మార్, గ్యాంగ్జు, దక్షిణ కొరియా, భారతదేశం, ఆగ్నేయాసియాలోని బౌద్ధ స్థూప నిర్మాణాల రూపాలను ఇక్కడ ఏర్పాటు చేశారు.

## మహాస్తూపం

బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రధాన ఆకర్షణ మహాస్తూపం. అమరావతిలోని అసలు స్థూపం కొలతలు, వాస్తుశిల్పం ప్రకారం దీనిని నిర్మించారు. దాని పైభాగంలో వేదిక (డ్రమ్), గోపురం (అండ), హార్మిక ఉన్నాయి. 42 మీటర్ల వెడల్పు, 21 మీటర్ల ఎత్తుతో దాని డ్రమ్, గోపురం భాగాలపై బౌద్ధ ఇతివృత్తాల శిల్ప ఫలకాలతో ఏర్పాటు చేశారు. మహాస్తూపం చుట్టూ గోడపై బుద్ధుని జీవితంలోని ముఖ్యమైన రాజులు, ధర్మ పోషకుల దశ్యాలు ఉంటాయి. గోపుర భాగంపై వజ్రాసన, బోధి వక్షం, అగ్ని స్తంభం, జాతక కథలు, బుద్ధుని జీవితంలోని సంఘటనలు వంటి బౌద్ధ చిహ్నాలను వర్ణించే శిల్పాలు చెక్కారు. స్థూపం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆచార్య నాగార్జున విగ్రహం ఉంటుంది.

## మహాస్థూపం లోపల వర్చువల్ ఆకాశ దృశ్యం

మహాస్థూపం లోపల 25 అడుగుల ఎత్తులో పంచధ్యాన బుద్ధులను ఏర్పాటు చేశారు. మహాస్తూపం పైకప్పు ఆకాశాన్ని తలిపిస్తూ తామరపువ్వు రేకుల ఆకారంలో ఉంటుంది. పైకప్పు లోపలి భాగం చిల్లులు గల ట్రాపెజోయిడల్ ప్యానెల్‌లతో ఆకాశాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రతి ఒక్కటి మరొకదానికి భిన్నంగా 2.5 మీటర్ల పరిమాణంలో, కాంతి థర్మోడైనమిక్స్, ప్రత్యేక ప్రకాశాన్ని జోడించేలా ఉంటాయి. ఇందులో లోటస్ రేకులు (960), స్కై ప్యానెల్‌లు (528) ఉంటాయి. ప్రపంచంలోనే తొలిసారిగా ఉపయోగించిన జర్మన్ టెక్నాలజీతో వీటిని ఏర్పాటు చేశారు.

## బుద్ధవనానికి అవార్డులు

విశిష్ట ఆకర్షణలతో కూడిన ఈ ప్రాజెక్టుకు అనేక అవార్డులు లభించాయి. పర్యాటకులకు ఉత్తమ పౌర సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను అందించినందుకు తెలంగాణ పర్యాటక శాఖ 2022లో అవార్డును అందజేసింది. దీనిపై నిర్మించిన డాక్యుమెంటరీకి ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం అవార్డును అందుకుంది. 2022లో కోల్‌కతాలో బౌద్ధ టూర్ ఆపరేటర్ల సంఘం 'భూటాన్ బంగ్లాదేశ్ ఇండియా అండ్ నేపాల్ టూరిజం మిత్ర అవార్డు'ను కూడా అందుకుంది.

## బౌద్ధ వారసత్వ ప్రాంగణం బుద్ధవనం

తెలంగాణలో బౌద్ధమతం ఆగమనం బుద్ధుని జీవితకాలం నాటిది. సుత్తనిపాత పారాయణవగ్గ ప్రకారం 'కవిట్టవనమిష్టి గోదావరి రివేరిన్'అనే బ్రాహ్మణ ఋషి బుద్ధుని బోధనలను వినడానికి తన 16 మంది శిష్యులను మగధకు పంపాడు. బుద్ధుని అనుచరులుగా మారిన పింగియా.. బుద్ధుని బోధనలను తీసుకువచ్చారు. అప్పటినుంచి నుంచి తెలంగాణలో థేరవాద, మహాయాన, వజ్రయాన బౌద్ధ శాఖలు విస్తరించాయి. అస్సీఫూట్, కోటిలింగాల, కంబాలపల్లి, పాశిగావ్, ధూళికట్ట, ఫణిగిరి, తిరుమలగిరి, వర్ధమానుకోట, గాజులబండ, నేలకొండపల్లి, శ్రీపర్వతం ప్రాంతాల్లో (నాగార్జునసాగర్ ప్రాంతం) బౌద్ధమతం మూడు దశల్లో పరిఢవిల్లింది.

## భారీ లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..



ముంబయి : సోమవారం ఉదయం భారీ లాభాల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ ముగింపు సమయానికి భారీ లాభాల బాటనే ముగిశాయి. సెన్సెక్స్ ఏకంగా 2,950.34 పాయింట్లు లేదా 3.71 శాతం లాభంతో 82,404.81 వద్ద, నిఫ్టీ 912.80 పాయింట్లు లేదా 3.80 శాతం లాభంతో 24,920.80 వద్ద నిలిచాయి. చాల రోజుల తరువాత భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్ నేడు ముగిసింది. ఈ విషయం తెలిసిన విదేశీ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ఈ రోజు 3,500 కోట్ల రూపాయల నికర కొనుగోళ్లను నమోదు చేశారు. ఇదే సమయంలో డొమెస్టిక్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు కూడా 2,800 కోట్ల రూపాయల విలువైన షేర్లను కొన్నారు. ఇది మార్కెట్‌లో బలమైన డిమాండ్‌ను సూచిస్తుంది. కొన్ని కంపెనీలు తమ త్రైమాసిక ఫలితాలతో మార్కెట్‌ను ఆకర్షించాయి. బజాజ్ ఎలక్ట్రికల్స్ తమ నికర లాభం 59.05 కోట్ల రూపాయలకు చేరడంతో 14.78 శాతం పెరిగింది. ఈ క్రమంలో రాబోయే త్రైమాసిక ఫలితాలు, ఆర్‌బిఐ వడ్డీ రేట్ల నిర్ణయాలు మార్కెట్ దిశను నిర్ణయించే కీలక అంశాలుగా మారనున్నాయి.

## యుద్ధం అంటే రొమాంటిక్.. బాలీవుడ్ సినిమా కాదు

### భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ మనోజ్ నరవణె



పుణె : భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల వేళ కాల్పుల విరమణ ఒప్పందంపై కొందరు ప్రశ్నలు లేవనెత్తుతున్న సమయంలో భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ మనోజ్ నరవణె కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధమంటే రొమాంటిక్ వ్యవహారం కాదని, అదొక బాలీవుడ్ సినిమా అసలే కాదని స్పష్టం చేశారు. ఘర్షణ వాతావరణానికి స్వస్తి పలికి, దౌత్య మార్గాల ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పుణెలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఒక కార్యక్రమంలో భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ నరవణె ప్రసంగిస్తూ. ”యుద్ధం లేదా హింస అనేవి మనం ఆశ్రయించాల్సిన చివరి మార్గాలు కావాలి. అవివేకులైన కొందరు మనపై యుద్ధాన్ని రుద్దినా, మనం దానిని ప్రోత్సహించకూడదు” అని స్పష్టం చేశారు. పూర్తిస్థాయి యుద్ధానికి ఎందుకు వెళ్లడం లేదని కొందరు ప్రశ్నిస్తున్నారని చెబుతూ ”ఒక సైనికుడిగా, ఆదేశాలు వస్తే నేను యుద్ధానికి వెళతాను. కానీ, అది నా మొదటి ఎంపిక కాదు” అని జనరల్ నరవణె తేల్చి చెప్పారు. దౌత్యానికి, చర్చల ద్వారా విభేదాలను పరిష్కరించుకోవడానికే తాను ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని, సాయుధ పోరాటం వరకు పరిస్థితి రాకుండా చూడాలని కోరుకుంటానని అన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజలు, ముఖ్యంగా పిల్లలు పడే ఇబ్బందులను ఆయన ప్రస్తావించారు. ”షెల్లింగ్ జరిగినప్పుడు, రాత్రిపూట సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీయాల్సి రావడం వంటి భయానక దృశ్యాలు చిన్నారుల మనసులపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ప్రియమైన వారిని కోల్పోయిన వారి బాధ తరతరాలు వెంటాడుతుంది. పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్డర్ (పీటీఎస్‌డీ) బారిన పడిన వారు, భయంకరమైన ఘటనలు చూసిన ఇరవై ఏళ్ల తర్వాత కూడా చెమటలతో నిద్రలేచి, మానసిక చికిత్స అవసరమయ్యే పరిస్థితులు ఉంటాయి” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశాల మధ్యే కాకుండా, కుటుంబాలు, రాష్ట్రాలు, ప్రాంతాలు, వర్గాల మధ్య కూడా విభేదాలను హింస ద్వారా కాకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ”జాతీయ భద్రతలో మనమందరం సమాన భాగస్వాములం. హింస దేనికీ సమాధానం కాదు” అని నరవణె ఉద్ఘాటించారు.

## సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో జీసీసీ హబ్‌గా హైదరాబాద్



తెలంగాణ : సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ జీసీసీ హబ్‌గా మారిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థను ముఖ్యమంత్రి ప్రారంభించి మాట్లాడారు. ఏఐ-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షకు పైగా ఉద్యోగాలు సఅష్టించినట్లు చెప్పారు. మరిన్ని ప్రపంచ స్థాయి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అభివఅద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, సంక్షేమం సమతుల్యంగా సాగుతున్నాయని వివరించారు. ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

## త్రివిధ దళాధిపతులతో ప్రధాని ఉన్నతస్థాయి సమావేశం



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి మోడి నివాసంలో త్రివిధ దళాధిపతులతో నేడు ప్రధాని ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. భారత్, పాక్‌ల పరస్పర చర్చల తర్వాత కాల్పుల విరమణ ప్రకటించడం, ఆ తర్వాత దానిని ఇస్లామాబాద్ ఉల్లంఘించడం వంటి విషయాలపై సోమవారం భారత్-పాక్ మధ్య కీలక చర్చలు జరగనున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కీలక సమావేశంలో త్రివిధ దళాధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పలువురు సైనిక దళాధిపతులు పాల్గొన్నారు. తాత్కాలిక కాల్పుల విరమణకు అంగీకరించిన కొన్ని గంటల్లోనే పాక్ మళ్లీ దాడులకు తెగబడటం, అనంతర పరిణామాలపై త్రివిధ దళాలతో ప్రధాని మోడి ఎప్పటికప్పుడు సమీక్షలు చేపడుతున్నారు. తాజా పరిస్థితులపై మరికొద్దిసేపట్లో విదేశాంగ శాఖ, రక్షణశాఖ ప్రెస్ బ్రీఫింగ్ చేయనుంది.

# మీడియా చేసిన యుద్ధం




కశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22వ తేదీన పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు దాడిచేసి 26 మందిని పొట్టన పెట్టుకున్న సంఘటనలో పొరుగు దేశానికి మరోసారి గట్టిగా బుద్ధి చెప్పడానికి భారత ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవడానికి రెండు వారాలు పట్టింది. నిజమే, ఇటువంటి ప్రధానమైన నిర్ణయం, దాదాపుగా పొరుగుదేశం మీద యుద్ధం చేస్తున్నంత పెద్ద నిర్ణయం తీసుకోవడానికి కేంద్రానికి అంత సమయం పట్టడంలో ఆశ్చర్యం లేదు. అసలు ఆ విషాదం నుంచి దేశం తేరుకోవడానికే వారం రోజులు పట్టి ఉంటుంది. ఇప్పటికీ ఇంకా ఈ దేశప్రజల కళ్ళల్లో ఆ దృశ్యాలు మెదులుతూనే ఉంటాయి. అయితే కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడానికి సమయం తీసుకున్నదే తప్ప మన భారతదేశ మీడియాకు మాత్రం అంత ఓపిక లేదు. సంఘటన జరిగిన మరునాటి నుండే మన మీడియా.. ముఖ్యంగా 24 గంటల వార్తా ప్రసారాలు చేసే న్యూస్ ఛానళ్లు పాకిస్తాన్ మీద యుద్ధం ప్రకటించేసాయి. ‘ఇంకా ఆలస్యం దేనికి? యుద్ధం మొదలు పెట్టండి’ అని చెప్పి కేంద్ర ప్రభుత్వాన్ని గదమాయిస్తున్న, సలహాలిస్తున్న ప్రసారాలు అనేకం మనకి ఈ పక్షం రోజుల్లో కనిపించాయి, వినిపించాయి.’ ఎటువంటి నియంత్రణలకు అవకాశం లేని మాధ్యమాల పేరిట చలామణి అవుతున్న సామాజిక వేదికల బాధ్యతరాహిత్యం గురించి కుప్పలుతెప్పలుగా ఫిర్యాదులు వచ్చి పెద్దయెత్తున చర్చ జరుగుతున్న సమయంలో, ఎంతో కొంత నియంత్రణకు లోబడి పని చేస్తాయి అనుకుంటున్న, ప్రధాన స్రవంతి మీడియాగా చెప్పుకుంటున్న 24 గంటల వార్తా ప్రసారాలు సాగించే ఛానళ్ళ నిర్వాకం ఈ పక్షం రోజుల్లో చూసినవాళ్ళు, ఆ హింసను అనుభవించిన వాళ్ళు వీటిని నియంత్రించడం ఎలా అనే ఆలోచనలో పడ్డారు. వార్తాపత్రికలు తమ సర్క్యులేషన్లను, వార్తాప్రసార మాధ్యమాలు తమ టీఆర్పీలను (వీక్షకుల సంఖ్య) పెంచుకోవడానికి సంచలనాలకోసం పాకులాడటం కొత్త విషయం ఏమీ కాకపోయినా ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో వాటి ఈ వ్యవహార శైలి తీవ్ర విమర్శలకు గురవుతున్నది. కొంతలో కొంత ప్రింట్ మీడియా సంయమనం పాటిస్తున్నప్పటికీ, 24 గంటల న్యూస్ ఛానళ్ళు మాత్రం రెచ్చిపోయి తమకు తోచిన విధంగా అసత్యాలు, అర్ధసత్యాలు, అభూతకల్పనలను దేశ ప్రజల చెవులు చిల్లులు పడేట్టు అరిచి చెప్తున్నాయి. ‘ఆపరేషన్ సిందూర్’ జరుగుతున్న క్రమంలో ఒక మీడియా హౌస్ సంపాదకవర్గ సమావేశంలో అధికారికంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బ్రీఫింగుకు సంబంధించిన వార్తలు మాత్రమే ప్రచురించాలన్న ప్రతిపాదన చర్చకు వచ్చినప్పుడు.. అలా అయితే పేజీలు నింపడం ఎలా? అన్న సందేహాలు వ్యక్తం అయ్యాయట. 24 గంటలలో ఒకసారి మాత్రమే ఉదయంపూట పాఠకుల చేతికి అందే దినపత్రికల పరిస్థితే ఇలా ఉంటే ప్రసార మాధ్యమాలు 24 గంటలు ఏం చూపించాలి, ఏం మాట్లాడాలి? అందుకే ఒకరు ఇస్లామాబాద్ పని అయిపోయిందంటే, మరొకరు లాహోర్ మట్టి కొట్టుకుపోయిందని, ఇంకొకరు కరాచీ కనిపించకుండాపోయిందని మసాలాలు దట్టించి వార్తలు ప్రసారం చేయడం మనం ‘ఆపరేషన్ సిందూర్’ మొదలయినప్పటినుండి చూస్తున్నాం. పాకిస్తాన్ పని అయిపోయిందని ఒక ప్రముఖ పాత్రికేయుడు వ్యాఖ్యానిస్తే, ఆ దేశ ప్రధానమంత్రి ఇల్లు వదిలి పారిపోయాడని మరొక వార్త ఛానల్ చెబుతుంది. లేదు, ఆ దేశంలోని ప్రముఖులంతా బహరిన్‌కు తట్టాబుట్టా సర్దుకుని వెళ్ళిపోయారని ఇంకొక ఛానల్ చెప్తుంది. అసలు జరుగుతున్నది ఏమిటి? ఈ దేశ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత.. అందులోనూ వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యత తన మీద ఉందన్న విషయం మీడియా మరిచిపోయింది. దానికి కారణం.. అసలు ఏం జరుగుతుందో పూర్తిగా తెలియకపోవడం, తెలుసుకునే ప్రయత్నం చెయ్యకపోవడం. సీనియర్ పాత్రికేయురాలు కల్పనాశర్మ ఒకచోట రాసినట్టు భారతదేశాన్ని తీవ్రమైన టెర్రరిజం అనే మబ్బులు కమ్మేసి ఏం జరుగుతుందో కనిపించని, ఏ శబ్దాలు వినిపించని వేళ మన మీడియా పుంఖానుపుంఖాలుగా కథనాల్ని వండి వార్చేస్తున్నది. నిజానికి ఏం జరుగుతున్నది? పహల్గాం మారణకాండ అనంతరం భారత ప్రభుత్వం పాకిస్తాన్‌లోని తొమ్మిది టెర్రరిస్ట్ కేంద్రాలను టార్గెట్‌గా చేసుకొని చేసిన దాడి, ఆ దాడిలో 100 మంది వరకు మృతి చెందిన విషయం, దానికి జవాబుగా భారత భూభాగంపైకి పాకిస్తాన్ ప్రయోగిస్తున్న డ్రోన్లను మట్టికరిపించే పనిలో భారత సైనిక బలగాలు పనిచేస్తున్నాయి. దీనికి సంబంధించి గత మూడు రోజులుగా సైన్యానికి సంబంధించిన ఉన్నతాధికారులు అధికారికంగా పత్రికా సమావేశాలు నిర్వహించి వివరాలు వెల్లడిస్తూనే ఉన్నారు. అది మాత్రమే రాసి ఊరుకుంటే 24 గంటలు న్యూస్ ఛానల్ నడపడం ఎలా? వీక్షకుణ్ని మరో ఛానల్ వైపు వెళ్లకుండా ఆపడం ఎలా? ఇదీ ఇవాళ మెజారిటీ న్యూస్ ఛానల్ పరిస్థితి దేశంలో. ప్రభుత్వం వెల్లడించిన సమాచారాన్ని మాత్రమే ప్రజలకు తెలిపి ఊరుకుంటే అది మీడియా బాధ్యతా ఎలా అవుతుందని ఆ మాధ్యమాల వాళ్లు ప్రశ్నించవచ్చు. నిజమే.. మామూలు పరిస్థితుల్లో అయితే ప్రభుత్వం అందించే సమాచారంలో ఎంతవరకు నిజం ఉందో తెలుసుకుని అసలు వాస్తవాలను ప్రజలకు తెలియజెయ్యాల్సిన బాధ్యత మీడియాది. ఆ పని మీడియా చేస్తున్నట్టు కనిపించదు. ఇటువంటి యుద్ధ వాతావరణం ఉన్న సమయలో ఆ అవకాశాలు కూడా తక్కువే ఉంటాయి. అందుకని మనం చేస్తున్నదేమిటి.. చర్చల పేరిట గాలి పోగు చేసి వీక్షకుల మీదకు వదులుతున్నాం. ఇందులో కొన్ని మినహాయింపులు లేవని చెప్పలేం, అయితే అవి చాలా స్వల్పం. కేంద్రప్రభుత్వం కూడా ఈ మెజారిటీ న్యూస్ ఛానళ్ళు రోజుల తరబడి ప్రసారం చేసే అసత్యాలు, అర్ధసత్యాలు, అభూతకల్పనల జోలికి వెళ్లడం లేదు. నిపుణుల పేరుతో గంటల తరబడి తెలిసీ తెలియని విషయాలు చర్చించేవాళ్ళని కూడా ఎవరూ తప్పు పట్టడం కానీ, సరి చెయ్యడం కానీ జరగడం లేదు. చరిత్ర తీవ్ర వక్రీకరణలకు గురికావడానికి రేపు ఈ మాధ్యమాలవారు బాధ్యులు కాక తప్పదు. విశ్వసనీయత చెడకుండా వీలైనంతవరకు ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని వాస్తవాలను మాత్రమే ప్రజలకు అందించాలనే ఆలోచన కలిగిన, ఆ మార్గాన్నే నడుస్తున్న కొన్ని ఛానళ్లు లేదా కొన్ని డిజిటల్ వేదికలు సహజంగానే వెనుకబడిపోతున్నాయి. ఇలా యుద్ధోన్మాదంతో ఊగిపోతున్న ఛానళ్ళను వదిలేసి విచిత్రంగా ‘ది వైర్’ వంటి డిజిటల్ ఛానల్‌ను ఆ ఛానల్ యాజమాన్యానికి సమాచారం లేకుండా 2000 సంవత్సరం ఐటీ చట్టం కింద బ్లాక్ చేసినట్టు సర్వీస్ ప్రొవైడర్ ద్వారా తెలియజేయడం, ఏ కారణం చేతనో ఒక రోజు తర్వాత మళ్లీ దాన్ని పునరుద్ధరించడం చూసాం. సమాచారం తెలుసుకునేందుకు భారత రాజ్యాంగం ఈ దేశప్రజలకు ఇచ్చిన హక్కును కాపాడే బాధ్యతను మాత్రమే నిర్వర్తించాల్సిన మీడియా ఆ పని మాత్రం మరిచిపోయి ఆశ్శరభ శరభ అంటూ శివాలెత్తిపోతున్న వేళ వాటిమీద ఏ చర్యా లేకుండా వదిలేసి, సత్యాన్ని ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ప్రసారం చేసే, ప్రచురించే ఇటువంటి మాధ్యమాలకు ఆటంకాలు సృష్టించడం పత్రికాస్వేచ్ఛకు భంగం కలిగించడమే అనడంలో సందేహం లేదు. భారతదేశం మీద పాకిస్తాన్ చేస్తున్నటువంటి దుశ్చర్యలు ఇవాళ కొత్తగా జరుగుతున్నవేమీ కాదు. దానికి దీటుగా సమాధానం చెప్పేందుకు భారతదేశం వైపు నుంచి కూడా చర్యలు జరగడం ఇవాళ కొత్త ఏమీ కాదు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో కనీసం మూడు సందర్భాలలో ‘ఆపరేషన్ సిందూర్’ వంటి భారీ జవాబులు భారతదేశం ఇచ్చింది. మన మీడియా, పొరుగుదేశ ప్రభుత్వం ఇప్పుడు జరుగుతున్న దానిని యుద్ధం అంటున్నాయి కానీ భారత ప్రభుత్వం దీన్ని యుద్ధం అని అనకపోవడం గమనార్హం. మొత్తానికి తాత్కాలికంగానయినా ఇది రాయడం పూర్తవుతున్న సమయాన ఇరు దేశాలూ కాల్పుల విరమణకు అంగీకారం ప్రకటించాయి. అయితే భవిష్యత్తులో భారతదేశంలో జరిగే ఏ ఉగ్రదాడినయినా యుద్ధంగానే పరిగణిస్తామని భారత్ ప్రకటించింది. మన మీడియా ఇప్పుడేం చేస్తుంది? ఇవాల్టి నుండి ఒక కొత్త యుద్ధాన్ని వెతుక్కోవాలేమో.

# సమాజాభివృద్ధిలో సాంకేతికత కీలకం




నేటికీ వివిధ రకాల రాజకీయ, ఆర్థిక, సామాజిక, వివక్షలు కొనసాగుతూనే ఉన్నాయి అనే విషయాన్ని మరువకూడదు. ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామిక విప్లవం సంభవించిన తరువాత అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ప్రజల్లో సామాజిక, రాజకీయ, ఆర్థిక మార్పులు చోటు చేసుకున్నాయి. ఉన్నత చదువులు, పరిశోధనలు ఊపందుకున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం, మెడిసిన్ పరిశోధనలు, అంతరిక్ష పరిశోధన వంటివి రోజురోజుకు కొత్తపుంతలు తొక్కుతున్నాయి. ముఖ్యంగా దేశంలో స్వాతంత్ర్యం అనంతరం వ్యవసాయ, పారిశ్రామిక, అంతరిక్ష, అణుశక్తి, మెడిసిన్ వంటి రంగాల్లో అభివృద్ధి, పరిశోధనలు పుంజుకున్నాయి. హరిత విప్లవంద్వారా ఆహార ఉత్పత్తులు పెరిగాయి. నూతన సాంకేతికతను ఉపయోగించి అనేక నిర్మాణాలు, డ్యాంలు, భవనాలు, ఆనకట్టలు, రైల్వేలైన్లు ముఖ్యంగా ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్ లో పర్వతాలు మధ్య నిర్మించిన అతి ఎత్తైనా రైల్వే వంతెన, అలాగే రామేశ్వరంలో సముద్రంలో నిర్మించిన వంతెన భారతీయ సాంకేతికతలో సాధించిన అద్భుతమైన విజయాలుగా చెప్పుకోవచ్చు. అలాగే ఇటీవల కాలంలో ప్రపంచాన్ని వణికించిన ‘కరోనా వైరస్’ నియంత్రణకు మన దేశంలో అతి తక్కువ సమయంలో కనుగొన్న ‘వ్యాక్సిన్’ భారతదేశం మెడిసిన్ రంగంలో సాధించిన మరో అద్భుతమైన విజయంగా చెప్పవచ్చు. ఇక అంతరిక్షంలో ‘ఇస్రో’ చరిత్ర సృష్టిస్తుంది. చంద్రయాన్, ఆదిత్య వంటి ప్రాజెక్టులు విజయ దుందుభి మోగిస్తున్నాయి. అంతేకాకుండా ఇతర దేశాల రాకెట్లు కూడా మన దేశంలో నుంచే ప్రయోగిస్తూ విదేశీ మారకద్రవ్యం ఆర్జించడం జరుగుతున్నది. అయితే ఇటీవల పాలకులు విద్యా రంగాన్ని ప్రైవేటీకరణ, చరిత్రను తిరగరాసే ప్రయత్నాలు, విద్యా రంగంలో కాషాయీకరణ, మతక్రతువులు, కుంభమేళా వంటి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో ఆందోళన కలిగిస్తోంది. అలాగే ముఖ్యంగా విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్సలర్ నియామకాల్లో మత సంబంధమైన వ్యక్తులను నియమించడం జరుగుతున్నది. నిష్ణాతులైన, నిపుణులైన అధ్యాపకులను 21వ శతాబ్దానికి అవసరమైన విద్య, వైజ్ఞానిక

పోఖ్రాన్‌లో 1998లో జయప్రదంగా జరిపిన అణు పరీక్షలు నిర్వహించిన మే 11వ తేదీనే ప్రతి సంవత్సరం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి సూచనలతో మన దేశంలో ‘జాతీయ సాంకేతికత దినోత్సవం (నేషనల్ టెక్నాలజీ డే) గా జరుపుకుంటారు. ఆదిమానవుడి నుంచి నేటి ఆధునిక మానవుడుగా అభివృద్ధి చెందటానికి ప్రధాన కారణం ‘చదువు’. పూర్వకాలంలో ముఖ్యంగా మన దేశంలో చదువు కొందరికి మాత్రమే అందుబాటులో ఉండే పరిస్థితి. ముఖ్యంగా జ్యోతి రావు పూలే, సావిత్రి బాయ్ పూలే, అంబేద్కర్ వంటి ఎందరో సంఘ సంస్కర్తల కృషి ఫలితంగా ముఖ్యంగా భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులు ద్వారా అందరికీ కనీసం పదవ తరగతి వరకూ చదువుకునే అవకాశం లభించింది. అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాల పూర్తి అవుతున్నా అందరికీ సమానమైన, నాణ్యమైన ఉన్నత, సాంకేతిక విద్య అందరికీ అందుబాటులో లేదు అనే విషయాన్ని మరువకూడదు. ఇక ఏమిటి, ఎందుకు, ఎలా? అనే ప్రశ్నలు ఉద్భవించడం ద్వారానే నేడు ఈ సమాజం ఇంత అందంగా, ఆకర్షణీయంగా, సౌకర్యవంతంగా మారింది అని గ్రహించాలి. ముఖ్యంగా దేశంలో చదువు ద్వారానే సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను దూరం చేయడం జరుగుతున్నది. కుల మత వర్గ లింగ వివక్షలు అణచివేతకు చదువు సాధనంగా మారింది. అయినప్పటికీ

సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సిలబస్ ప్రవేశపెట్టాలి. పరిశోధనలకు బడ్జెట్ కేటాయింపులు చేయాలి. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. మౌలిక సదుపాయాలు, గ్రంథాలయాలు, లేబరేటరీ వంటి సదుపాయాలు అన్ని పాఠశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో ఏర్పాటు చేయాలి. ఖాళీగాఉన్న పోస్టులను, అధ్యాపకులను వెంటనే నియమించాలి. మూఢ నమ్మకాలు, మూఢ విశ్వాసాలు పెంచే సిలబస్, విధానాలు విడనాడాలి. త్వరలో దేశం నుంచి ‘నోబెల్ బహుమతి’ అందుకునే విధంగా పరిశోధకులు మారాలి. పరిశోధనలు, పేటెంట్ రైట్స్ సాధించాలి. అనేక శతాబ్దాలుగా, భారతదేశంలో ఉన్న అనేక వివక్షలు కనుమరుగు అవడానికి కారణం చదువు, సాంకేతిక పరిజ్ఞానం. ఈ రోజు మన దేశం నుంచే లక్షల మంది ‘సాఫ్ట్ వేర్’ ఇంజినర్లు విదేశాల్లో అనేక అద్భుతమైన విజయాలు సాధిస్తున్నారు. సుందర్ పిచాయ్ వంటి ఎందరో అంతర్జాతీయ సంస్థలకు సిఇఒలుగా పని చేయడం జరుగుతున్నది. సునీత విలియమ్స్ వ్యోమగామి దేశమూలాలకు చెందిన వారే అని గ్రహించాలి. ఇటీవల కాలంలో దేశంలో తిరోగమన విధానాలు అమలులోకి వస్తున్నాయి. ఈ విషయాలు ఆందోళన కలిగిస్తోంది. రాజకీయ ప్రమేయం పెరుగుతుంది. యుజిసి, అనేక కేంద్ర విశ్వవిద్యాలయాల్లో రాజకీయ, మతపరమైన అంశాలు పెరుగుతున్నాయి. ఇటువంటి ధోరణులు శ్రేయోస్కరం కాదు. ఆరు అంగుళాల సెల్ ఫోన్‌తో మొత్తం ప్రపంచం అంతా మన చేతుల్లోనే ఉంటుంది. టివి, కంప్యూటర్, లాప్‌టాప్, టాబ్లెట్ వంటి అనేక పనిముట్లు, గాడ్జెట్లు అందుబాటులోకి రావడం మానవ జీవితంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. సౌకర్యవంతమైన జీవితం లభిస్తుంది అంటే కారణం సాంకేతికత. మన దేశంలో దాదాపు జనాభాకు అనుగుణంగా సెల్ ఫోన్లు ఉన్నాయి అంటే అతిశయోక్తికాదు. ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అన్నింటా డిజిటల్ రూపం సంతరించుకొంది. ఫోన్ పే, గూగుల్ పే వంటి ఆర్థిక లావాదేవీలు పుంజుకున్నాయి. ఆన్‌లైన్ లావాదేవీలు, అమేజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి సంస్థలు ద్వారా ఇంటి వద్ద నుండే అనేక సౌకర్యాలు లభిస్తున్నాయి అంటే కారణం సాంకేతికత అనే విషయాన్ని మరువకూడదు. వైద్య రంగంలో రోబెటిక్స్ పాత్ర పెరుగుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యంగా భారత్‌లో అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందరికీ అందించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. దేశంలో ఉన్న అన్ని ప్రాంతాల్లో అందరూ, సమానంగా అభివృద్ధి సాధించాలంటే అందరికీ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## అదృశ్యం చేస్తున్న మహా కృష్ణబిలం
## గెలాక్సీ కేంద్రస్థానంలో కాకుండా దూరంగా ఉన్న సంచార బ్లాక్‌హోల్
## అంతరిక్ష వింత గుట్టు విప్పిన హబుల్ టెలిస్కోప్

# నక్షత్రాన్నే నమిలేస్తూ.. మింగేస్తూ



నక్షత్రం అంటేనే అంతులేని ఉష్ణంతో, దేదీప్యమానంగా వెలిగిపోతూ వందల కోట్ల కిలోమీటర్ల దాకా కాంతిని వెదజల్లే శక్తియంత్రం. అలాంటి నక్షత్రాన్ని అరటిపండులా అమాంతం మింగేస్తున్న రాకాసి కృష్ణబిలం జాడను అత్యంత అధునాతన హబుల్ టెలిస్కోప్ కనిపెట్టింది. నక్షత్రం మొత్తాన్ని తనలో కలిపేసుకుంటున్న ఈ బ్లాక్‌హోల్ మిగతా కృష్ణబిలాల్లా నక్షత్రమండలం(గెలాక్సీ) కేంద్రస్థానంలో కాకుండా కోట్ల కోట్ల కిలోమీటర్ల దూరంగా ఉండటం మరో విశేషం. గెలాక్సీ మధ్యలో కాకుండా చాలా దూరంగా సైతం భారీ కృష్ణబిలాలు మనగల్గుతాయని, వాటి అపారమైన గురుత్వాకర్షణ బలాలు సమీప స్టార్‌లనూ సమాధి చేస్తాయని తొలిసారిగా వెల్లడైంది. సాధారణంగా నక్షత్రాలను కృష్ణబిలం తనలో కలిపేసుకునే (టైడల్ డిస్ట్రప్షన్ ఈవెంట్-టీడీఈ) దృగ్విషయం గెలాక్సీ మధ్యలో చోటుచేసుకుంటుంది. కానీ ఇలా టీడీఈ అనేది గెలాక్సీ మధ్యలో కాకుండా వేరే చోట సంభవించడాన్ని తొలిసారిగా గుర్తించినట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు. దీనికి ‘ఏటీ2024టీవీడీ’అని పేరు పెట్టారు. మింగేస్తున్న ఈ కృష్ణబిలం ద్రవ్యరాశి ఆ అంతర్ధానమవుతోన్న నక్షత్రం ద్రవ్యరాశికంటే ఏకంగా 10 కోట్ల రెట్లు ఎక్కువగా ఉండటం విశేషం. నక్షత్రమండలం కేంద్రస్థానం చుట్టూ తిరిగే ఏదైనా నక్షత్రం అనుకోకుండా కృష్ణబిలం చెంతకు వచ్చినప్పుడు మాత్రమే అక్కడ బ్లాక్‌హోల్ ఉందనే విషయం తెలుస్తుంది. బ్లాక్ తాను మింగేసే ఖగోళ వస్తువును ఉన్నది ఉన్నట్లుగాకాకుండా ఆకారాన్ని నూడుల్స్‌లాగా సాగదీసి సాగదీసి లోపలికి లాగేసు కుంటుంది. ఈ ప్రక్రియనే స్పాగెటిఫికేషన్ అంటారు. తాజాగా నక్షత్రాన్ని మింగేస్తున్న క్రమంలోనే ఈ కృష్ణబిలం ఉనికి వెలుగులోకి వచ్చింది. అమెరికా శాండిగోలోని పాలోమార్ అబ్జర్వేటరీలోని ఆప్టికల్ కెమెరా తొలిసారిగా దీనిని గుర్తించింది. ఈ బ్లాక్‌హోల్ మన భూమికి ఏకంగా 60 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. హబుల్ టెలిస్కోప్ దీనిపై మరింత పరిశోధన చేసింది. సాధారణంగా కృష్ణబిలంలోకి నక్షత్రం లాగబడే క్రమంలో ఆ నక్షత్రం ఊహించనంత స్థాయిలో అతినీలలోహిత కాంతిని బయటకు వెదజల్లుతుంది. తర్వాత బ్లాక్‌హోల్ లోపలికి వెళ్లిపోయి ఆ స్టార్ అంతర్ధానమవుతుంది.

### కేంద్రం నుంచి ఎంతో దూరంలో బ్లాక్‌హోల్

ఈ బ్లాక్‌హోల్ తనకు ఆశ్రయం ఇచ్చిన నక్షత్రమండలానికి సంబంధించిన కేంద్రస్థానంలో ఉండకుండా ఏకంగా 2,600 కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. దీంతో కేంద్రస్థానంలోని బ్లాక్‌హోల్స్ కంటే ఇది భిన్నంగా ప్రవర్తిస్తుందేమో అని తెల్సుకునేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా రంగంలోకి దిగింది. ఈ కృష్ణబిలంపై ఓ కన్నేశామని చంద్ర ఎక్స్-రే అబ్జర్వేటరీ, నేషనల్ రేడియో ఆస్ట్రోనమీ అబ్జర్వేటరీలోని వెరీ లార్జ్ అరే రేడియో టెలిస్కోప్ పరిశోధకుల బృందాలు తెలిపాయి. రెండు గెలాక్సీల విలీనం తర్వాత ఇలాంటి కృష్ణబిలాలు ఇలా సుదూరంగా మిగిలిపోయి ఉంటాయని భావిస్తున్నారు. లేదంటే రెండు అయస్కాంతాల తరహాలో రెండు కృష్ణబిలాల వ్యతిరేక బలాల వల్ల ఇది సుదూరంగా నెట్టివేయబడి ఉండొచ్చని ఇంకొందరు అధ్యయనకారులు అంచనావేస్తున్నారు. “కేంద్రస్థానంలో స్థిరంగా ఉండిపోకుండా ఇలా సంచార జీవిలా ఎక్కడో మౌనంగా ఉన్న ఇలాంటి కృష్ణబిలాలు కొత్త తరహా పరిశోధనలకు సాయపడతాయి”అని బెర్క్లీలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో సంబంధిత పరిశోధనలో ప్రధాన రచయిత, ఖగోళశాస్త్రంలో పోస్ట్ డాక్టోరల్ యుహాన్ యాఓ చెప్పారు. త్వరలో అందుబాటులోకి రానున్న వెరీ సి.రూబిన్ అబ్జర్వేటరీ సాయంతో ఇలాంటి ఖగోళ వింతలను మరింత పరిశోధన జరగనుంది.